17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 3 ఫిబ్రవరి 2024
పేజీలు : 12

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ముప్పును కొనితెచుకోవాల్సిందే : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): 3లో

కొలువుదీరిన గ్రామ పంచాయతీలో

## ప్రత్యేక అధికారులు పాలన

శుక్రవారం ఇంచార్జీలుగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 02): సర్పంచ్‌ల పదవికాలం గురువారం నాటికి ముగియడంతో కందుకూరు మండలంలో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులు నియమించింది. 35 గ్రామ పంచాయతీలకు 12 మంది గెజిటెడ్ అధికారులను, ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో గ్రామ పంచాయతీల వారిగా అధికారులు శుక్రవారంబాధ్యతలు స్వీకరించారు. 1.కందుకూరు -కొత్తగూడ-దెబ్బడగూడ (ఎన్‌వెంకటట్ రాములు, ఎంపీడీవో) 2.రాచులూరు-బేగంపేట్-బైరాగిగూడ (కె.గోపాల్, తాహసీల్దార్ )3.నేదునూర్ ( వై.లావణ్య మండల అగ్రికల్చర్ అధికారి) 4.మీర్‌ఖాన్‌పేట్ -సార్ల రావులపల్లి-బేగరికంచ-ఆకులమైలారం(ఎం.సతీష్, ఏఈ పంచాయతీ రాజ్) మిగతా 2లో

ఆరు గ్యారంటీల అమలుపై

# చేతులెత్తేసిన సీఎం రేవంత్ రెడ్డి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 02) : ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చేతులె త్తేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తేనే గ్యారంటీలను అమలు చేస్తామంటున్నారని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు, గ్యారంటీలు అమలు చేసేది లేదని చెప్పారు. ఆ పార్టీకి గతంలో వచ్చిన సీట్లు కూడా రావన్నారు. ఇండియా కూటమిలో ముఖ్యమైన పార్టీలు వెల్లి పోయాయని తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మం డల పరిధి కొర్రెముల లోని చెరుకు బాలయ్య కన్వె న్షన్‌లో శుక్రవారం జరిగిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విజయోత్సవ సభలో ముఖ్య అతిధిగా కేటీఆర్ పాల్గొన్నారు. మిగతా 3లో



# మంచాల పిఏసిఎస్ చైర్మన్ తొలగింపు



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 02) : సహకార సంఘ చైర్మెన్ పదవి నుండి తొలగిస్తూ జిల్లా సహకార అధికారి ధాత్రిదేవి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. అవినీతి జరిగినట్లు విచారణలో తేలడంతో చైర్మెన్ పుల్లారెడ్డిని చైర్మెన్ పదవి నుండి తొలగిస్తూ అతనికి నోటీసులు కూడా జారీ చేశారు. అవినీతి జరిగిన సొమ్మును రికవరీ చేయాలని కూడా నోటీసుల్లో పేర్కోన్నట్లు తెలిసింది. 2021-22లో నూతన భవన నిర్మాణం, స్టేషనరీ, వాహన చార్జీల పేరిట రూ. 7,20,233 నిబంధనలకు విరుద్దంగా నిధులు విడుదల చేశారంటూ డైరెక్టర్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై స్పందించిన జిల్లా అధికారులు 2024 జనవరి 16న చైర్మెన్‌కు ఉత్తర్వులిచ్చారు. చైర్మెన్ పుల్లారెడ్డి వివరణ ఇవ్వకపోవడంతో గురువారం అసిస్టెంట్ అధికారి విజయ నేరుగా మంచాల పిఏసిఎస్ కార్యాలయానికి వచ్చి చైర్మెన్‌ను పదవి నుండి తొలగిస్తున్నట్లు నోటీసులు ఇచ్చారు. తదుపరి ఎన్నిక నిర్వహించే వరకు వైస్ చైర్మెన్ యాదయ్యకు చైర్మెన్‌గా శుక్రవారం భాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడు పాలకమండలి సభ్యులతో కలిసి సహకార సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

పుల్లారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి :

ఇదివరకు పిఏసిఎస్ చైర్మెన్‌గా కొనసాగిన పుల్లారెడ్డి అవినీతికి పాల్పడ్డానని తేలడంతో అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డైరెక్టరులు డిమాండ్ చేశారు. శుక్రవారం డైరెక్టర్‌లు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నూతన భవన నిర్మిణం, స్టేషనరీ, వాహన ఖర్చుల పేరిట రూ.7,20,233 లను వెంటనే రికవరీ చేయాలన్నారు. గతంలో కూడా రూ.48లక్షలు అవినీతి జరిగిందని అధికారులు తేల్చారని ఆరోపించారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రైతుకు రుణం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు జెనిగే వెంకటేష్, రాంరెడ్డి, హన్మంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వేణుగోపాల్ రావు, మణెమ్మ రమేష్, అరుణమ్మ, ఎంపిటిసిలు ఎడ్మ నరేందర్ రెడ్డి, జయానందం, శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి,నాయకులు మల్లేష్, ప్రేమాకర్ రెడ్డి, శ్రీధర్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.



## ఉచిత బస్సుకు నోచుకోని చౌడాపూర్ మండల మహిళలు

- ప్రైవేటు వాహనాలలో ప్రమాదకరంగా ప్రయాణం
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- సమస్యను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలంటున్న ప్రజలు



చౌడాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదనే చందాగా చౌడపూర్ మండల ప్రజల పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే ఆరు గ్యారెంటీ పథకాలలో భాగమైన మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం చేపట్టింది. కానీ.... మిగతా 7లో

కొలువుదీరిన గ్రామ పంచాయతీలో

# ప్రత్యేక అధికారులు పాలన

**మొదటిపేజీ తరువాయి...** 5.గుమ్మడవెల్లి–కొలనుగూడ(కె. ప్రనీత్,ఏఈ మిషన్ భగీరథ) 6.లేమూర్–అగర్మియాగూడ–సరస్వతిగూడ(ఎస్.సంధ్యారాణి ,పశుసంవర్ధక శాఖ) 7.గూడూర్–అన్నోజిగూడ–కటికపల్లి(పి.శ్రీహరి ,ఏఈ ఆర్ అండ్ బి) 8.జైత్వారం–బాచుపల్లి–కొత్తూర్(ఎండి.ఖాజా అబిబుద్దీన్, ఏఈ ఇరిగేషన్) 9.ముచ్చర్ల– దాసర్లపల్లి–సాయిరెడ్డిగూడ–దాసర్లపల్లి తండ(డాక్టర్ .ఎం.రేవతి, పశుసంవర్ధక శాఖ) 10. పులిమామిడి–దావూద్గూడ తండ–పెద్దమ్మతండ( కె.జగన్మోహన్రెడ్డి డిప్యూటీ ఈఈ, మిషన్భగీరథ) 11.ధన్నారం–చిప్పలపల్లి– మురళినగర్(ఎండి. తాజుద్దీన్ , డిప్యూటి తహసీల్దార్) 12.తిమ్మాపూర్–మాధాపూర్–జబ్బార్ గూడ(ఎండి.షాహిన్ షేక్, పశుసంవర్ధక శాఖ)

## ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగం కావాలి

**– శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్రెడ్డి**



షాద్నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02) : రెప్పపాటులో జరిగే ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగం కావాలని శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా షాద్నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎలికట్ట శివారులో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాల బారిన పడినవారిలో హెల్మెంట్ లేనివారు 50శాతం మంది మృత్యువాత పడినట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెంట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. మద్యం మత్తులో వాహనాలతో ఎవరు కూడా రోడ్లపైకి రావద్దన్నారు. కారు నడిపే ప్రతి ఒక్కరు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ట్రాఫిక్ సంజ్ఞలను పాటిస్తే ప్రమాదాలను నివారించగలమని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. అనంతరం 100మందికపైగా వాహనదారులకు ఉచితంగా హెల్మెంట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యం, ఐక్య పోరాటాలే గద్దర్ కు నిజమైన నివాళి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా గాయకుడు గద్దర్, కాళోజీ నారాయణరావు లు ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో ముందుండి నడిచారని తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కమిటి సభ్యుడు బెజ్జంకి ప్రభాకారాచారి అన్నారు. సామాజిక తెలంగాణ కోసం ముందు వరుసలో ఉండి నాయకత్వం వహించిన మారోజు వీరన్న, తెలంగాణ రాష్ట్రం కోసం ఆడి పాడినందుకు పదిహేడు ముక్కలైన బెల్లి లలితక్క, తొర్ర్పూర్ అయిలన్న, ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు కనకాచారి, ఆకుల భూమయ్య వంటి వారి త్యాగం, అమరత్వంలకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విలువ, గౌరవం, ప్రాధాన్యత కల్పించకపోవడం విచారకరమని, ఈ విషయంలో తెలంగాణ ఉద్యమ కారులు ఇంతకాలం ఎందుకు మైనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రభావితం చేయడం కోసం మాత్రమే కామ్రేడ్ గద్దర్ పేర విగ్రహాల ఏర్పాటు, అవార్డులు ఇవ్వపూనుకోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. అవార్డు ప్రకటించగానే ఎగిరి గంతులేసినంత పని చేస్తున్నారని, పాలకుల స్వార్ధ రాజకీయాలకు, ప్రయోజనాలకు ప్రజా క్షేత్రంలో పని చేసిన వారి పేరును ఉపయోగించుకోవడం కోసం కుట్ర జరుగుతుండవచ్చనే విషయాన్ని కొంత మంది గ్రహించ నిరాకరిస్తున్నారని బెజ్జంకి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఉద్యమ పార్టీ కాస్త ఫక్తు రాజకీయ పార్టీగా అవతారం ఎత్తి పది సంవత్సరాల పాటు అధికారం చెలాయించందన్నారు. అమరలు ఊసు లేకుండా చేశారని బెజ్జంకి ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ, నిస్పృహలకు లోనైన ఉద్యమకారులు పాత పాలక పక్షం నుండి నయా, పాత పాలక పక్షానికి అధికారాన్ని బదలాయించడంలో కీలక భూమిక నిర్వహించారన్నారు. అటువంటి ఉద్యమకారుల మెప్పు కోసం అన్నట్లు గద్దర్ పేర పాలక పక్షం వల విసురుతోందని, గద్దర్ పేర విగ్రహాలు, అవార్డులు సరే, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, కాళోజీ నారాయణరావు నుండి ప్రొఫెసర్ జయశంకర్ వరకు తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన వారి మాట ఏమిటని, గద్దర్ తన చివరి పది సంవత్సరాల కాలంలో రాజ్యాంగం పరిధిలో పని చేసిండు కాబట్టి గద్దర్ కు విగ్రహాలు, అవార్డులు సరైనదంటున్నారు.

# ఓటమికి కుంగిపోవద్దు..

– ప్రజల్లో బలంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు

– షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



షాద్నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02) : కార్యకర్తలు ఓటమికి కుంగిపోవద్దని, గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో బలంగా ఉన్నాయని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్నగర్ మండలంలోని రంగంపల్లి, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి, కందివనం, దేవునిపల్లి, అయ్యవారిపల్లి, ఉప్పరిగడ్డ, చించోడ్, పీర్లగూడ, దొంతికుంటతండాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు, ఓటమి సహజమని, ఎన్నికల పోటీల్లో ఓడినప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచే ఉన్నామన్నారు. కేసీఆర్ పాలనలో సాగిన సంక్షేమ పథకాలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు వివరించాలన్నారు. పార్లమెంట్లో గులాబీ జెండా ఉంటేనే మన గళం విప్పుతామన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. ఏ పల్లెకు వెళ్లి చూసినా కేసీఆర్ సంక్షేమ పథకాలు మన కళ్ల ముందు కదలాడుతున్నాయన్నారు. పార్టీ పటిష్టతకోసం మరింత కృషి చేయడంతోపాటు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీలను నమ్మి ఓటు వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రగతిని వివరించి ప్రజలను చైతన్యం చేసి తిరిగి ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వాలన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో తాజా మాజీ సర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు వీళ్లే

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో వెంకటమ్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని దండుమైలారం నెరపెల్లి గ్రామ పంచాయతీలకు తహసిల్దార్ అన్వర్ ఖాన్, రాయపోల్ ముక్కునూరు గ్రామ పంచాయతీలకు ఎంపీడీవో వెంకటమ్మ, పోల్కంపల్లి నాగన్ పల్లి గ్రామ పంచాయతీలకు ఎంపిఓ లక్పతి, ఉప్పరిగూడ పోచారం గ్రామ పంచాయతీలకు ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఎలిమినేడు తులేకలాం గ్రామ పంచాయతీలకు డిప్యూటీ తహసిల్దార్ కే శ్రీనివాస్, చర్ల పటేల్ గూడా గ్రామ పంచాయతీ సిడిపిఓ జి శాంతి శ్రీ, కర్ణం కూడా గ్రామ పంచాయతీ ఏఈ బి అనిరుద్ రెడ్డి, కప్పాడు గ్రామ పంచాయతీ వర్రపసాద్ రెడ్డి, తుర్కగూడ గ్రామ పంచాయతీ ఏఈ కె ప్రణీత్ లను గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

షాద్నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02) : ఫరూఖ్నగర్ మండల పరిధిలోని శ్రీరంగాపూర్ 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సరఫరాకు శనివారం అంతరాయం ఉంటుందని ఏఈ వినోద్ తెలిపారు. మరమ్మతుల కారణంగా ఎలికట్ట, మహల్ఎలికట్ట, మొగిలిగిద్ద, కందివనం, ఎల్లంపల్లి, మహ్మద్అలీగూడెం, రంగంపల్లి గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ను నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

## బడ్జెట్ లో కనిపించని సబ్ కా సాథ్,సబ్ కా వికాస్

**జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్**

చార్మినార్, మేజర్ న్యూస్:కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ లో సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ మాత్రం కనిపించలేదంటూ జానో జాగో (ముస్లింల అభివృాఎద్ధి వేదిక) సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ విమర్శించారు. సామాన్యుడితో ముడిపడిన ఆహారం, గ్యాస్, పెట్రోల్, యూరియా వంటి వాటికి కేటాయింపుల్లో అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. అంగన్వాడీలు, పంట బీమాకు కోత, ఉపాధి హామీ, పీఎం కిసాన్కు వంటి వాటికి కేటాయింపులు ఆశించిన రీతిలో లేవన్నారు. ఇవన్నీ సామాన్యుడితో ముడిపడివున్న రంగాలేనని ఆయన గుర్తుచేశారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అనే మోడీ సర్కార్ ఆచరణలో ఎన్నడూ ఆ దిశగా అడుగులేయలేదని, ప్రతి బడ్జెట్ కార్పోరేట్ వర్గాలకే అన్నట్లుగా కేటాయింపు చేస్తూ వస్తున్నారని ఆయన విమర్శించారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

–విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన దాత



చేవెళ్ల, మేజర్న్యూస్( ఫిబ్రవరి 2) ః కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కడమంచి నారాయణదాస్ ఆధ్వర్యంలో చేవెళ్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో తాజా మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డితో కలిసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖారాలకు ఎదగాలని, లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా ముందుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకుని ఉన్నత పదవులు ఆధిరోహించాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూమిలో బోర్డులు ఏర్పాటు చేయండి

– అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి

– రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగొప్పుల హరీష్గౌడ్



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 02) : గంధంగూడ పరిధిలో ప్రభుత్వ భూముల కాపాడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగొప్పుల హరీష్గౌడ్ అన్నారు. గంధంగూడ సర్వే నెంబర్ 97, 81, 62, 65 లోని గల ప్రభుత్వ భూమి దాదాపు అన్యాక్రాంతం అయిపోయి, అనేక అక్రమ నిర్మాణాలు వెలిశాయని వివరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మార్వో వెంటనే పంచనామా చేసి ప్రభుత్వ స్థలానికి హద్దులు వేయాలని, తహశీల్దార్కు వారు వినతిపత్రం అందించారు. ఈ మేరకు స్పందించిన తహశీల్దార్ వెంటనే సర్వే జరిపి ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు చేసి, చుట్టూ కంచె వేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, రాజశేఖర్లు పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 02) : ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఓ మహిళ అదృశ్యమైన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్నగర్ జిల్లా బొంరాసుపేట్ మండలం గడ్డమీది తండాకు చెందిన రాథోడ్ మోథిబాయి(38), రాథోడ్ లక్ష్మణ్లు భార్యభర్తలు. వారు బతుకుదెరువు కోసం గండిపేట్ మండలం పీరంచెరువుకు వచ్చి జీవనం సాగిస్తున్నారు. కాగా గత నెల 30 వ తేదీన మోథిబాయి ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరు గ్యారంటీల అమలుపై చేతులెత్తేసిన సీఎం రేవంత్ రెడ్డి

**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



ఘట్‌కేసర్ కొర్రెములలో జరిగిన సభలో మాట్లాడుతున్న చామకూర మల్లారెడ్డి.

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు 6 గ్యారంటీలతో పాటు 420 హామీలు యిచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి హామీలు అమలు చేయక చేతులెత్తేసిందని విమర్శించారు. రైతులు బ్యాంక్‌లలో రుణాలు తీసుకోకుంటే వెంటనే తీసుకొండని, డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే ఒక్క సంతకం చేసి రుణాలన్ని మాఫీ చేస్తానన్న రేవంత్ హామీలు బుట్టదాఖలు అయ్యాయని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో 17 మంది ఎంపీలను గెలిపిస్తేనే హామీలు అమలు అవుతాయని ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి చెప్పటం సిగ్గుచేటన్నారు. రైతులకు ఎకరాకు 15 వేలు రైతు బంధు ఇస్తామని ఉన్న హామీని మరవటంతో పాటు ఉన్న బంధును యివ్వకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో 1కోటి 57లక్షల ఆడబిడ్డలు మహాలక్ష్మీ పథకం కింద ఎప్పుడు రూ.2500, వృద్ధులకు 4 వేలు వస్తాయని ఎదురు చూస్తున్నారని వారికి ముఖ్యమంత్రి సమాదానం చెప్పాలన్నారు. అధికారంలో వస్తే లంకే బిందెలు కొల్లగొట్టి పంచుకుందమనుకున్న కాంగ్రెస్ దొంగలకు అధికారం వచ్చినంక ఏమి చేయాలో తెల్వటం లేదని చెప్పారు. రైతులకు క్వింటాలు ధాన్యానికి 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేనిచో రైతులే తగిన బుద్ధి చెప్పుతారన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించటం వల్ల మగవారు ఇబ్బందులు పడుతున్నారని, దీంతో రాష్ట్రంలో 6.5 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆటో డ్రైవర్ తన ఆటోను తగులబెట్టుకున్నారు. తెలంగాణలో పారుతున్న కృష్ణ, గోదావరి నధులే మనకు జీవనాధారమని అందులో తెలంగాణ వాటా తేల్చటంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందన్నారు. పార్లమెంట్‌లో కృష్ణానది జలాల గురించి కొట్లాడుతుంది బీఆర్ఎస్ పార్టీయేనని చెప్పాడు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో, బీజేపీకి గుజరాత్‌లో బాసులు ఉంటారని, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలే బాసులని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ 4 ఎంపీలు, కాంగ్రెస్ 3 ఎంపీలు రాష్ట్రానికి తెచ్చిన అభివృద్ధి నిధులు జీరోలో ఉన్నారు. 2001 నుండి 2014 వరకు బీఆర్ఎస్ అనేక మంది తీస్మార్ ఖాన్‌లతో కొట్లాడిందని, మూడు ఫీట్లు లేని ఈ బుడ్డర్ ఖాన్ రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను 100 ఫీట్లలోతు బొందపెడుతాననటం సిగ్గుచేటన్నారు.

**ప్రజలను వాచ్ మెన్ లా కాపాడుకుంటా - ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

మేడ్చల్ నియోజవర్గ ప్రజలను వాచ్ మెన్ లా కాపలా ఉంటు కాపాడుకుంటానని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన పథకాలని బంద్ చేసి మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుతంలో ఒక్క మంత్రికి కూడ అవగాహన లేదని, ప్రజల పట్ల విశ్వాసం లేని కాంగ్రెస్ అమలు కాని హామీలు యిచ్చి చేతులేత్తేసిందని చెప్పాడు. కాంగ్రెస్ 56 సంవత్సరాలు అధికారంలో ఉండి చేసింది ఏమి లేదని, అధికారం యిచ్చిన ప్రజలు మోసపోయినట్లు తెలుసుకున్నారని చెప్పారు. హామీలు అమలు చేయని కాంగ్రెసోళ్లకు ప్రజల మద్యకు వచ్చే దమ్ముధైర్యం లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి, మేయర్లు బుచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు బోయపల్లి కొండల్ రెడ్డి, ముల్లిపావని జంగయ్య యాదవ్, నాయకులు సంజీవ రెడ్డి, దయాకర్ రెడ్డి, రమేశ్, కొండల్ రెడ్డి, కార్పోరేటర్లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బండ మాదారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న వ్యవసాయ అధికారిని ఎం. అర్చన



కోనాయిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మండల అభివృద్ధి అధికారిని జే.పద్మావతి

# రోడ్డు ప్రమాధాల నివారణ కోసం ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎలాంటి నిర్లక్ష్యం చేసిన ముప్పును కొనితెచుకోవాల్సిందే.
- జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగాలని,ఎలాంటి నిర్లక్ష్యం వహించిన తమ ప్రాణాలకె ముప్పు వాటిల్లుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి పేర్కొన్నారు.జాతీయ భద్రత దినోత్సవం లో భాగంగా శుక్రవారం నాడు తాండూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు గలా ఇందిరా చౌక్ లో పెద్ద ఎత్తున భద్రత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ భద్రత దినోత్సవ కార్యక్రమానికి వివిధ కళాశాలలు,పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు, అధికారులు పెద్ద సంఖ్యలో వచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గంటకు ప్రమాధాలలో ఇరవై మంది చనిపోతున్నారని ఆయన అన్నారు. ఇందులో మద్యం తాగి వాహనాలు నడిపేవారి మైనర్ విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారని ఆయన అన్నారు. బైక్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టి బైక్ లు కొంటున్నారు కానీ తక్కువ ధరకు లభించే హెల్మెట్స్ మాత్రం కొనడం లేదని ఆయన విచారణ వ్యక్తం చేశారు. హెల్మెట్స్ పెట్టుకోకపోవడం తోనే చాలా మంది మృతివాత పడుతున్నారని,ఎలాంటి అనుభవం లేకుండా మైనర్ లు బైకులు నడపడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.తాండూరులో సిగ్నల్స్ సరిగ్గా పనిచేయడం లేదని వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇందుకుగాను మున్సిపల్ శాఖ వారు ముందుకు వచ్చి పోలీసు శాఖకు సహాయ సహకారాలు అందించవలసిన



తాండూరులో మానవహారం పాటిస్తున్న దృశ్యం.

అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అశ్రద్ధ వహించి ప్రమాదాలు జరిగినప్పుడు ఆ వ్యక్తి ప్రాణాలు కొలిపోవడం తోపాటు ఆ వ్యక్తిపై ఆధారపడి ఉన్న వారి కుటుంబం కూడా రోడ్డుపైకి వస్తుందని,అందుకు గాను ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.

తాండూరు పోలీసులు చక్కని ప్రోగ్రాం చెప్పట్టారని అందుకుగాను డీఎస్పీ శేఖర్ గౌడ్‌ను ఎస్పీ అభినందించారు.అనంతరం పెద్ద ఎత్తున విద్యార్థులతో మానవహారం చేపట్టారు.అక్కడ చేరుకున్న ఆటోల వారికి వివిధ వాహనాలకు చెందిన వారికి పోలీసులు గులాబీ పువ్వులు ఇచ్చి ప్రమాదాల నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్,తాండూరు టౌన్ రూరల్ సిఐలు: సంతోష్ కుమార్, అశోక్,తాండూరు డిపో మేనేజర్ సమతరెడ్డి, వివిధ పోలీసు స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు మధుసూదన్ రెడ్డి,కాశినాథ్, వేణుగోపాల్ గౌడ్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం వివిధ వాహనాలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు ఎస్పీ కోటిరెడ్డిని కలిసి వివిధ సమస్యల గురించి వివరించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ప్రదీప్‌కు రూ.లక్ష ఆర్థిక సాయం చేసిన మాజీ మంత్రి కేటీఆర్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 02) ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ గుట్ట కాలనీకి చెందిన శేషు కుమారుడు ప్రదీప్(7) కు మాజీ మంత్రి కేటీఆర్ ఆర్థిక సాయం చేశారు. శుక్రవారం కొర్రెములలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డి విజయోత్సవ సభకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా కార్యక్రమం అనంతరం అనారోగ్య సమస్య(మెదడు సంబంధిత వ్యాధి)తో బాధపడుతున్న బాలుడి పరిస్థితిని ఘట్‌కేసర్ మున్సిపల్ స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులు గౌడ్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన కేటీఆర్ అక్కడి నుండి ఎమ్మెల్యే మల్లారెడ్డి, కౌన్సిలర్ బండారి అంజనేయులు గౌడ్ తో ఘట్‌కేసర్ లోని గట్టు మైసమ్మ గుట్ట కాలనీకి వెళ్లి ప్రదీప్ ను పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా బాలుడి తండ్రి శేషు స్థానికులు కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్ చొరవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ భద్ర రెడ్డి ఉన్నారు.

## ఎంపీటీసీ వేతనాన్ని నిరుపేద ఆడపిల్లలకు అంకితం

### ఎంపీటీసీ గొనే హనుమంత్ రెడ్డి



శామీర్పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02) : నేను పేద పిల్లలకు అండగా ఉంటూ రెండు సంవత్సరాలుగా తన సొంత ఎంపీటీసీ వేతనాన్ని నిరుపేద పిల్లలకు భవిష్యత్తులో ఇబ్బంది పడకుండా ఆదుకుంటున్న కేశవరం ఎంపిటిసి గోనే హనుమంత్ రెడ్డి. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో 10 సంవత్సరాల లోపు బాలికలకు పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి ఖాతా తెరిపించి వారి అకౌంట్లో ఒక్కొక్కరికి రూ. 6,500 చొప్పున గత సంవత్సరం నుండి నిరుపేద ఆడపిల్లలకు అండగా ఉంటున్నాడు. కేశవరం గ్రామానికి గ్యార ఉద్విక, తండ్రి జ్యోతి, పేరు హాసిని తండ్రి రాజు వీరిద్దరికీ అందజేయడం జరిగింది.హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, నిరుపేదలకు నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది. ఎంపిటిసిగా ఉన్నంతకాలం కాకుండా ఎప్పటికీ ఆ భగవంతుని ఆశీస్సులతో ఇంకా ఎక్కువ శాతం ఆదుకునే ప్రయత్నం చేస్తానన్నారు.

# ఘట్‌కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ బీసీ విభాగం అధ్యక్షుడిగా సారా మురళి గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 02):ఘట్‌కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షుడిగా సారా మురళి గౌడ్ ను నియమించారు.ఈ మేరకు మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ బీసీ విభాగం కమిటీని ప్రకటించి ఉత్తర్వు జారీ జారీ చేసి నియామక పత్రం అందజేశారు. అధ్యక్షుడిగా సారా మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దయ్యాల కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బర్ల రాములు, ఉపాధ్యక్షులుగా సారా నంబియార్, కార్యదర్శులుగా బిట్ల మల్లేష్, నర్రా పోచయ్య, భోగ అర్జున్, ఆముద బాలరాజ్, పొట్ల చెరువు నారాయణ, టి. వెంకటేష్ గౌడ్, పాముల శ్రీరాములు, ఎస్. రాకేష్ కోశాధికారిగా ఏ నందగోపాల్, అదేవిధంగా మున్సిపల్ 11, 15, 18 వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్, సారా అరవింద్ గౌడ్, కుతాడి సతీష్ ను నియమించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బర్ల హరిశంకర్ ముదిరాజ్, నాయకులు బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, నర్రా పోచయ్య ముదిరాజ్, బోయిని నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్

- డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిచే వై.వి గౌడ్‌కు నియామకపత్రం అందజేత
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు , జడ్‌పిటిసిలతో కలిసి వై.విని సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈమేరకు డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి చేతులమీదుగా ఆయన శుక్రవారం నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి ప్రత్యేక అధికారప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూధిని వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నట్లు వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు.

ఎమ్మెల్యే కసిరెడ్డిచే డిసిసి ఉపాధ్యక్షులు వై.వి గౌడ్‌కు సత్కారం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులైన యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని టిపిసిసి ప్రత్యేక అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వై.వి గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డి, కెవిఆర్ యువసేన అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ నాయకులు సూధిని వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవనాయక్, నేనావత్ బాషనాయక్ తదితరులతో కలిసి వెంకటేశ్వర్లుగౌడ్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని వై.వి గౌడ్ వివరించారు.

# సమద్ బిన్ సిద్ధికి కుటుంబ సభ్యులను పరామర్శించిన అంజాదుల్లా ఖాన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి02):ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ,మాజీ వార్డు సభ్యులు సమద్ బిన్ సిద్ధికి కుటుంబ సభ్యులను శుక్రవారం ఎంబిటీ పార్టీ నాయకులు పరామర్శించారు. ఎంబిటి పార్టీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ ఎర్రకుంట లోని వారి నివాసానికి వెళ్లి మృతిని సోదరుడు, కుమారులను పరామర్శించి వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. పరామర్శించిన వారిలో ఎంబిటీ నాయకులు ముస్తఫా మహమూద్, బిఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ అబ్దుల్ రౌఫ్, అంజద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కలకొండ సర్పంచ్ రవీందర్‌రెడ్డికి బాల్యమిత్రులచే ఘనసత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): మాడ్గుల మండలం కలకొండ గ్రామసర్పంచ్‌గా పదవీబాధ్యతలు పూర్తిచేసుకున్న గొర్రె రవీందర్‌రెడ్డిని ఆయన బాల్యమిత్రులైన ఆమనగల్లు జడ్‌పిహెచ్‌ఎస్ 1975-76 ఎస్సెస్సి బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆమనగల్లు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ఇటీవలే నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులైన పలువురు ఉద్యోగులు, వ్యాపారులు తమ మిత్రుడు గ్రామ ప్రథమ పౌరులుగా 5యేండ్ల పదవీ బాధ్యతలను పూర్తిచేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి బాల్యమిత్రులు కండె పాండురంగయ్య, ఎన్.తులసీరాం, బి.చంద్రయ్య, యు. వెంకటయ్య, బి.సోమప్ప, కె. సాయిరెడ్డి, బికుమాండ్ల శ్యామ్, బాలకృష్ణ, కె. హరికిషన్‌రెడ్డి, ఎ.క్రిష్ణయ్య, కె. రాంరెడ్డి, బి. ఆంజనేయులు, వెంకటేశ్వర్లు,గాజుల శ్రీహరి, బి.మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-రోగులకు మెరుగైన సేవలు అందించాలి -చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 2) ః వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని, ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి మరుగుదొడ్ల ఏర్పాటుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లాలో కొత్తగా 428 నర్సు పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఆసుపత్రులతో పాటు ఎస్సీ,ఎస్టీ, బీసీ మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలల, సోషల్ వెల్ఫేర్, తెలంగాణ మైనార్టీ పాఠశాలలో నర్సులను నియమించనున్నట్లు తెలిపారు. వైద్యులు పనితీరు మెరుగుపర్చుకోవాలని, ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డీసీహెచ్‌ఎస్ రాజు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దామోదర్, ఆసుపత్రి ఇంచార్జీ సోమశేఖర్, వైద్యుడు లక్ష్మికాంత్‌రెడ్డి ఉన్నారు.



# బిజెపి గిరిజన మోర్చా నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కళ్యాణ్‌ను సన్మానించిన కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 02); భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కళ్యాణ్, రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాజీ ఎమ్మెల్యేలను రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి బొకేలు ఇచ్చి ఘనంగా శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేతలు ఏ మహేష్, కే. సురేందర్, భాస్కర్, జగన్, కుమార్, మోతిలాల్, హరి, వేణు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధిని సాధించాం : సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 02): గడిచిన 5 సంవత్సరాలు ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి పరచామని సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు సన్మానం పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ అధ్యతన నిర్వహించారు. ఈసందర్భంగా రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ...గతంలో కన్నా నేదునూరు గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించామని, ప్రజలు, పాలకవర్గం,అధికారులు, నాయకులు సహకరించారని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి,జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిల సహకారంతో నిధులు మంజూరు కావడంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళామని తెలిపారు. పాలక వర్గానికి సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలపారు. గ్రామ అభివృద్ధి నిరంతరం తనవంతు సహకారం అంధిస్తామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక అధికారి లావణ్య, ఉపసర్పంచ్ బుడ్డీరపు శ్రీనివాస్, వార్డు సభ్యులు ఎండి.అప్జల్‌బేగ్, గంగుల అఖిల, దేవరకొండ అనుసూయ, సోమరాజు వెంకటేష్, నల్లబోలు అండాలు,మిద్దె సంతోష, నోముల సువర్ణ,మిద్దె పద్మమ్మ, ఎగిరిశెట్టి నర్సింహ, మన్యం కరుణాకర్ రెడ్డి, కందుల మత్సరెడ్డి,అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో 'ప్రత్యేక' పాలన

### కొడంగల్ మండలంలో 26 జీపీలకు ప్రత్యేకాధికారుల నియామకం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీంతో పంచాయతీల్లో ప్రత్యేక పాలన ప్రారంభమైంది. గురువారంతో పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. గ్రామాల్లో సర్పంచ్‌ల స్థానాల్లో ప్రత్యేకాధికారులను నియమించారు. గెజిటెడ్ హోదా కలిగిన అధికారులను పంచాయతీలకు కేటాయించారు. తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దార్‌లు, ఎంపీవోలు, ఎంఈవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ శాఖల ఏఈఈలను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఒక్కో గెజిటెడ్ అధికారికి రెండు నుంచి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలు అప్పగించారు. కొడంగల్ మండలంలోని ఆలేడ్, అంగడిరైచూర్ గ్రామాలకు మార్కెటింగ్ శాఖ డీఎంవో సారంగరావు పాణి, అన్నారం, అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి)కి డిప్యూటీ తహసీల్దార్ సురేశ్, భవనమ్మతండా, బోయపల్లి తండా, చిట్లపల్లి గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, చిన్ననందిగామ, లక్ష్మీపల్లి, పర్సాపూర్ గ్రామాలకుఎంఈవో రాంరెడ్డి, హస్నాబా ద్, హుసేన్‌పూర్, ఇందనూర్ గ్రామాలకు ఎంపీడీవో పాండు, కస్తూర్‌పల్లి, ఖాజఅహ్మద్‌పల్లి గ్రామాలకు మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ యాదయ్య, నాగారం, పలుగురాళ్లతండా, పెద్దనందిగామ గ్రామాలకు ఎంపీవో శ్రీనివాస్, పాటిమీదిపల్లి, పోచమ్మతండాకు మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ జోయల్, ప్యాలమద్ది, రావులపల్లి గ్రామాలకు మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ హుసేన్, రుద్రారం, సంగాయి పల్లి గ్రామాలకు తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, టేకులకోడ్, ఉడిమేశ్వరం గ్రామాలకు పశువైద్యాధికారి రియాజ్ అహ్మద్‌లను ప్రత్యేకాధికారులుగా నియమించారు.

**ప్రత్యేకాధికారుల బాధ్యతలు**

పంచాయతీ కార్యదర్శులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలి. పంచాయతీ స్థిరాస్తులు, ఆదాయ వనరులు, పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, విద్యుత్ సమస్యపై దృష్టి సారించి పర్యవేక్షించాల్సి ఉంటుంది. గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పనులు, గ్రామ పంచాయతీ లెక్కలు, అభివృద్ధి పనులు చేయిస్తే ఎంబీ రికార్డులు, ప్రతీ మూడు నెలలకోసారి గ్రామ సభ నిర్వహించాలి.

**కొత్త పంచాయతీల్లో సిబ్బంది కొరత**

కొత్తగా ఏర్పడిన చిన్న పంచాయతీల్లో సిబ్బంది కొరత ఉంది. చాలా గ్రామాల్లో సర్పంచ్‌లు సొంత డబ్బులతో వేతనాలు చెల్లించి కార్మికులను కొనసాగించారు. మరి కొన్ని చోట్ల మల్టీ పర్పస్ వర్కర్లుగా కొనసాగుతున్నారు. అవసరం మేరకు పారిశుధ్య, విద్యుత్ సిబ్బంది కొరత ఉంది.

**పెండింగ్‌లో బిల్లులు..ఆవేదనలో సర్పంచ్‌లు**

ఐదేళ్ల క్రితం సర్పంచ్‌లుగా ఎన్నికైన మొదట్లో ఉత్సాహంగా పని చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి సరిగా నిధులు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. అప్పులపాలైన సర్పంచ్‌లు మానసిక వేదనకు గురయ్యారు. బిల్లులు




అన్నారం గ్రామ పంచాయతీ

వస్తాయని ఆరు నెలలుగా ఎదురు చూస్తున్నా.. వారికి నిరాశే మిగిలింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు విడుదల చేయలేదు. పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రకృతి వనాలు, మొక్కలు కొనుగోలు చేసి నాటారు. కొన్ని గ్రామాల్లో పారిశుధ్యం, సిమెంట్ రోడ్లు, మురుగు కాల్వల మరమ్మతులు, మొరం పనులు, ఇతర పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పలు చోట్ల పంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తయినా.. ఇంకా బిల్లులు రాలేదు. ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్‌డీఎఫ్) డీఎంఎఫ్‌టీ, ఎన్ఆర్ఈజీఎస్, మన ఊరు-మన బడి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనులు పూర్తయినా.. బిల్లులు రాలేదు. కొన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉండగా.. కొన్ని పంచాయతీల్లో నిధులను విద్యుత్ బిల్లులు, సిబ్బంది వేతనాలు, ట్రాక్టర్ల నెలసరి వాయిదాల చెల్లింపులతో చిన్న పంచాయతీల్లో నయా పైసా మిగిలలేదు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదవాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలని దాంతో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని డిసిసి ఉపాధ్యక్షులు బొలుసాని భీంరెడ్డి, ఎస్ఐ శ్రీశైలం పేర్కొన్నారు.శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూడూరు మండలం రాకంచెర్ల గ్రామ సర్పంచ్ పెంటయ్య ఆధ్వర్యంలో నేను సైతం స్వచ్ఛంద సంస్థ ద్వారా స్పీకర్ సేవాక్ కుమార్ విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు సమాజంలో ఎలా ఉండాలి, తోటి వారితో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో ఏ విధంగా మెలగాలో వివరించడం జరిగింది. అనంతరం డీసీసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఎస్ఐ శ్రీశైలం మాట్లాడుతూ...

ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రాకంచెర్ల సర్పంచ్ పెంటయ్య ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చిన్నప్పటినుండే మంచి అలవాటలను అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని చెప్పారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, ఎంఈఓ హబీబ్ అహ్మద్, కుల్కచర్ల ఎంపీటీసీ ఆనందం, మాజీ సర్పంచ్ సౌమ్యారెడ్డి, కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లటి ఆశోక్ కుమార్, కేజీబీవీ ప్రత్యేకాధికారి దేవికిషన్, భాస్కర్, రాము, పులింగ వెంకటేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవి విరమణ

### ★ సర్పంచ్ పనితీరు బేష్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ కృషి అమోఘమని ఎంపీడీవో శైలజ రెడ్డి మరియు మర్పల్లి ఏఎంసీ ఛైర్మన్ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మొరంగ పల్లి గ్రామ శివారులో సర్పంచ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపసర్పంచ్ చంద్రమ్మ గ్రామపంచాయతీ పాలకవర్గం పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డికి బెల్లం ఉండలతో తులాభారం చేసి సన్మానించారు. మరియు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కూడా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాలామంది సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేశారు. సర్పంచులు చేసిన పనులకు ఎంబి లు చేసే బాధ్యత అధికారుల దే అన్నారు. ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువలేనిది అన్నారు. తన గ్రామాన్ని అభివృద్ధి కోసం సంత డబ్బులు ఖర్చు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినందున బాగా కష్టపడి పని చేసిన సర్పంచ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డికి పాలకవర్గానికి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లపాటు చిత్తశుద్ధితో పనిచేసిన సర్పంచ్ సేవలు ప్రజల్లో గుర్తుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్, ఎంపీటీ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి మాధవి, మాజీఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మానేయ యాదవ్, రవీందర్ రెడ్డి, పాండురంగారెడ్డి, వెంకటయ్య, ఉప సర్పంచ్ చంద్రమ్మ, పంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు ఆయా గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి18 నుంచి పదవ తరగతి పరీక్షలు

**● డీఈఓ రేణుకాదేవి వెల్లడి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02) :మార్చి 18వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి18 రోజున ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు, 19 రోజున సెకండ్ లాంగ్వేజ్ హిందీ 21 రోజున థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, 23 రోజున గణితం తేదీ 26 రోజున సైన్స్ మొదటి పేపర్ ఫిజికల్ సైన్స్, 28 రోజున సైన్స్ సెకండ్ పేపర్ బయోలాజికల్ సైన్స్, 30 రోజున సాంఘిక శాస్త్రం, ఏప్రిల్,1 రోజున ఓ ఎస్ ఎస్ సి మెయిన్ పేపర్ లాంగ్వేజ్ పేపర్ 1ఒకేషనల్ థియరీ పరీక్షలు, తేదీ 2 రోజున ఓఎస్ఎస్సి మెయిన్ పేపర్ లాంగ్వేజ్ సెకండ్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.సైన్స్ మొదటి పేపరు అనగా ఫిజికల్ సైన్స్ ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు జరుగుతుందని, సైన్స్ సెకండ్ పేపర్ అనగా బయోలాజికల్ సైన్స్ ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు జరుగుతుందని మిగతా అన్ని పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ సంవత్సరం కొత్తగా సైన్స్ సబ్జెక్టు కొరకు రెండు రోజులు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.సైన్స్ మొదటి పేపర్ ఒక రోజున రెండో పేపరు ఒక రోజున నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ గమనించాలని ఆమె కోరారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

**పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు కొరకు**

# మార్చి 31 వరకు గడువు పెంపు

**● జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యస్. మల్లేశం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02) :2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న అర్హులైన యస్.సి., ఎస్.టి., బి.సి. - మైనారిటీ విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యువల్) కు గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు తేది 31.01.2024 నుండి 31.03.2024 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యస్. మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మార్చి 31వ తేదీ వరకు ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ టట్ఞ:// జ్జూఞ్ఞుఞ్ఞ.ఞటఞ్జ.జ్ఞ.జిరి.జీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అదే విధంగా పెండింగ్ లో ఉన్న 2022-23 మరియు 2023-24 విద్యా సంవత్సరముల పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా కార్యాలయంలో త్వరగా సమర్పించాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

**ముఖ్య అతిథులుగా తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నేనాగప్ప**



నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): తాండూరు శాసనసభ్యులు బియ్యాన్ని మనోహర్ రెడ్డి ఆదేశాల అనుసారంగా తాండూరు మండల పరిధిలో గ్రామ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియామకం నియమకం కొనసాగిస్తున్నామని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నేనాగప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపూర్, వీరిశెట్టిపల్లి, గోనూర్ గ్రామాలలో తాండూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు చేస్తున్న సందర్భంలో ముఖ్య అతిథులుగా తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నేనాగప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ప్రజలకు ఆదుకుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను నిక్కచ్చితంగా కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, కరణ్ కోట్ సుధాకర్, నూతనంగా ఎన్నుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే మంచి నడవడి నేర్చుకోవాలి : ఎస్సై మైబల్లి




ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): విద్యార్థి దశ నుండే మంచి నడవడి నేర్చుకోవాలని ఎస్సై మైబల్లి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో బాలుర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల్లో బాయ్స్ ఫర్ చేంజ్ కార్యక్రమం పై 8,9,10వ తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మైబెల్లి మాట్లాడుతూ మైనర్ బాలికలను వేధిస్తే, సైబర్ నేరాలకు పాల్పడితే పలు కేసులకు గురికావాల్సి వస్తుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థి దశలో ఏకాగ్రతతో విద్యని అభ్యసించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బ్రహ్మచారి ,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ,మహిళా కానిస్టేబుల్ మీనా కుమారి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు,పాల్గొన్నారు.

## డబ్బుతో గెలిస్తే పాలనపై నమ్మకం తగ్గుతుంది



మొయినాబాద్ మేజర్ న్యూస్: ఎన్నికలకు ఎంతో ఖర్చు పెడుతున్నారు. ఇలా గెలిచి అధికారంలోకి వచ్చాక పాలన ప్రజాస్వామ్య బద్దంగా జరుగుతుందన్న నమ్మకం తగ్గుతుందని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు బైకన్ కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డబ్బు సంపాదన కోసమే అయితే ఉన్నత పదవుల్లోకి రావాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయాలే అందుకు సక్రమమని తెలిపారు. ఎన్నికల్లో పోటీ పడినవారు ప్రత్యర్థులు అనేది పోయి శత్రువులుగా మార్చుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుపేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి పలు అభివృాద్ధి పనుల కోసం రూ. 10 కోట్లు ఇటీవల విడుదల చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కొన్ని వివాదాల కేసులను తాను వాదించానని.. అంతేకాకుండా నిరుపేదలకు సంబంధించిన కేసులపై ఉచితంగా సలహాలతో పాటు న్యాయస్థానాల్లో వాదించేందుకు సిద్ధంగా ఉన్నానని బైకన్ కుమార్ హామీనిచ్చారు. అంతేకాకుండా గురువారం కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో జవాబుతారితనం, దార్శనికత లేవని విమర్శించారు. గత పదేళ్లలో బిజెపి ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు ప్రజలకు వివరించాలని సూచించారు. పేర్లు మార్చి పాత పథకాలని మళ్లీ ప్రారంభకులకు పెద్ద పెద్ద కలలు చూపిస్తున్నారని బైక్ అండ్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అందరూ కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే పరామర్శించిన చేవెళ్ల ఎంపీ

**-ఢిల్లీ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ**



చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2)అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైద రాబాద్ సోమాజి గూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి శుక్రవారం ఢిల్లీ నుంచి నేరుగా ఆసుపత్రికి వచ్చి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని భగవంతుని వెదుకున్నట్లు చెప్పారు.

# తెలంగాణలో సర్పంచుల సేవలు వెలకట్టలేనివి

**- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): తెలంగాణ వ్యాప్తంగా ఐదు సంవత్సరాల పాటు గ్రామాలలో సర్పంచులు, పంచాయతి పాలకవర్గం చేసిన అభివృద్ధి పనులు వెలకట్టలేనివని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ఈనెల 1తో సర్పంచుల యొక్క పదవీకాలం ముగిసిన సందర్భంగా ఐదు సంవత్సరాలపాటు ఎనలేని సేవలు చేసిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ద్వారా నిర్వహించిన పల్లె ప్రగతి అద్భుత విజయాలు సాధించిందని అందులో భాగంగా రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, ట్రాక్టర్, నర్సరీ, మన ఊరు - మన బడి లాంటి అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. దేశవ్యాప్తంగా తెలంగాణ పల్లెలు ఎనలేని గుర్తింపును పొందాయని గుర్తుచేశారు. మునుపెన్నడూ లేని విధంగా గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు నిర్వహించి గత ప్రభుత్వం దేశవ్యాప్తంగా అనేక అవార్డులు అందుకున్నట్లు జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినప్పటికి ప్రజల క్షేమం కోసం పాటుపడుతూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు.ఈ మేరకు కడ్తాల్ సర్పంచ్‌గా, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.అదే విధంగా ఫిబ్రవరి 2నుండి గ్రామపంచాయతిలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నందున గ్రామాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రత్యేకాధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

## గ్రామ పంచాయతిల్లో బాద్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు

**22 గ్రామ పంచాయితిల్లో 10 మంది ప్రత్యేక అధికారులు**



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 2 ) : గ్రామ పంచాయతిలలో సర్పంచుల పదవీకాలం ముగించడంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తు ఇత్తర్వులు జారి చేసింది. కొందుర్గు మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితిలకు పది మంది ప్రత్యేక అధికారులను నియమించడంలో సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులైన శుక్రవారం బాద్యతలు స్వీకరించారు. కొందుర్గు, అయోద్యపూర్ తాండ ప్రత్యేక అధికారి కే రమేష్ కుమార్ గంగన్న గూడ చెఋకుపల్లి డి క్రాంతి తంగెళ్ళపల్లి విశ్వనాథ్‌పూర్, ఎల్ లాలయ్య, ముట్పూర్, రేగడిచిల్కమర్రి ఎల్ మదుసుదన్, ఆగిర్యాలపెద్ద, ఆగిర్యాల సి కిష్టారెడ్డి, టేకులపల్లి, ఉత్తరాస్‌పల్లి, దయాకర్‌రావు, ఉమ్మెంతాల, లాలపేట్, జి హరిప్రసాద్, చిన్నఎల్కిచర్ల, శ్రీరంగాపూర్, జి ఆంజనేయులు, బైరమ్‌పల్లి, మహదేవ్‌పూర్, జయశ్రీ, పులుసుమామిడి, పర్వతాపూర్, ఎన్‌కిష్టయ్య, వెంకిర్యాల లక్ష్మీదేవిపల్లి, రాజశేఖర్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

## గ్రామాలలో విద్యుత్ సరాఫరాకు అంతరాయం

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి2 ) : కొందుర్గు మండల పరిధిలోని నేడు 132రేవిపి శ్రీరంగాపూర్ సబ్‌స్టేషన్‌లో కరెంటు మరమ్మత్తులు చేయనున్నట్లు విద్యుత్ ఏఈశుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందుర్గు, చిన్నఎల్కిచర్ల, శ్రీరంగాపూర్, బైరమ్‌పల్లి, ఉత్తరాస్‌పల్లి, టేకులపల్లి, ముట్పూర్, రేగడిచిల్కమర్రి, పర్వతాపూర్ ఉమ్మెంతాల గంగన్నగూడ, ఆగిర్యాల చెఋకుపల్లి పులుసుమామిడి, అయోద్యపూర్‌తాండా విశ్వనాథ్‌పూర్, లాలాపేట్, గ్రామాలకు ఉదయం పది గంటల నుండి మద్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్‌నిలిపి వేయడం జరుగుతుందరి తెలిపారు. గ్రామాలలోని ప్రజలందరు సహకరించాలని కొరారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం

**యాచారం ఏఈ సందీప్ కుమార్**

యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 02): మండల పరిధిలో విద్యుత్ వినియోగదారులకు పలు గ్రామాలలో విద్యుత్ మరమ్మత్తులు కారణంగా చెట్లు కొమ్మలు తొలగించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు 33 / 11 కెవి మాల్ సబ్ స్టేషన్. 33 కెవి మాల్ టు. తమ్మలోని గూడ. నల్లవెల్లి. మంతన్ గౌరెల్లి. భాను తండా. తక్కలపల్లి. కొత్తపల్లి .చింతపట్ల. కిషన్ పెల్లి. వాణిజ్య వ్యవసాయ వినియోదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శుక్రవారం యాచారం ఏఈ సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రైతులు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించగలరని కోరుతున్నారు.

## యువ క్రీడాకారుడుకి సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): కందుకూరు మండలం సాయిరెడి గ్రామానికి చెందిన ఊటు శివ( ఐఎస్‌పీఎల్) ఇండియన్ స్టేట్ ప్రీమియర్ లీగ్ సెలెక్ట్ కావడం శుక్రవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద నర్సింహ,ధర్మసమాజ్ పార్టీ మండల ఇంచార్జీ గూడూరు భాస్కర్,మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్,నాయకులుకంబాలపల్లి అంజి, ఊటు మల్లేష్,గురిగల్ల కృష్ణా,ఊటు జంగయ్య, ఊటు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నేదునూరు గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రామచందర్ మాట్లాడుతూ... మోడి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తం బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 10 సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పరిస్థితలను లెక్క చేయకుండా కార్పొరేట్ శక్తులు ఆదాని,అంబానిలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేటర్లకు రాయతీలు కల్పిస్తూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారన్నారు. కార్మికులు,నిరుద్యోగులురైతులు రోడ్డు పడే పరిస్థితి వచ్చిందన్నారు. సామాన్యులకు అందని విధంగా ధరలు పెరిగిపోయాయని అన్నారు. అందుకే సంయుక్త కిసాన్ మోర్చ, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా అన్ని సంఘాల్ని కలుపుకుని మోడి వ్యతిరేక బంద్‌లో గ్రామగ్రామాన ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సభఘం రాష్ట్ర కమిటి సభ్యుడు ఏ.కుమార్, నాయకులు వి.శ్రీరాములు, సాయిలు, మిద్దె యాదయ్య, వెంకటయ్య, జంగన్, అంజనేయులు,బాలయ్య, నర్సింహ, జంగ్య, ఆర్.యాదయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సుకు నోచుకోని చౌడపూర్ మండల మహిళలు

- ప్రైవేటు వాహనాలలో ప్రమాదకరంగా ప్రయాణం
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- సమస్యను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలంటున్న ప్రజలు



ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

చౌడాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదనే చందాగా చౌడపూర్ మండల ప్రజల పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే ఆరు గ్యారెంటీ పథకాలలో భాగమైన మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం చేపట్టింది. కానీ వికారాబాద్ జిల్లాలోని చౌడపూర్ మండలంలోని కొన్ని గ్రామాల మహిళలకు మాత్రం అందని ద్రాక్షల మిగిలిపోయింది.చౌడపూర్ మండల పరిధిలోని కొన్ని గ్రామాల మహిళలు నోచుకోలేరు హైదరాబాద్ వెళ్లడానికి ఉదయం 5 గంటల సమయంలో కొన్ని గ్రామాల మీదుగా షాద్ నగర్ డిపో బస్సులో ప్రయాణం చేయాలి పరిగి, కుల్కచర్ల మీదుగా చౌడాపూర్ వరకు కాలేజీ విద్యార్థుల కోసం ఒక్క బస్సు పరిగి కుల్కచర్ల నుండి లింగంపల్లి వరకు పాఠశాల విద్యార్థుల కోసం ఒక బస్సు మాత్రమే ఉంటుంది. ఉదయం 9 నుండి సాయంత్రం 7 వరకు ఒక్క బస్సు కూడా లేకపోవడం విడ్డూరమని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయనికి ముందు మండల పరిధిలోని మరికల్, కన్మన్ కాల్వ, కొత్తపల్లి గ్రామాలకు మహబూబ్ నగర్ బస్సు రోజుకు ఆరు ట్రిప్పులు తిరుగుతూ విద్యార్థులకు ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేది. కానీ కరోనా వచ్చినప్పటి నుండి ఆ బస్సును కూడా నిలిపివేయడంతో విద్యార్థులు, ప్రజలు ప్రైవేటు వాహనాలలో ప్రమాదకరంగా ప్రయాణించవలసి వస్తుంది.

అంతేకాకుండా చౌడాపూర్ మందిపాల్ వీరాపూర్ చుట్టుపక్క గ్రామ ప్రజల కోసం షాద్ నగర్ డిపో నుండి చౌడాపూర్ వీరాపూర్ మక్త వెంకటాపూర్ మీదుగా మహబూబ్ నగర్ వెళ్లడానికి బస్సు నడిచేది ఇట్టి బస్సులను ఆయా డిపోల మేనేజర్లు కరోనా వచ్చినప్పటి నుండి నిలిపివేశారు. అప్పటినుండి ఈ మండల ప్రజలు బస్సుల్లో ప్రయాణించడం మరిచిపోయారు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల కోసం ఉచిత బస్సు ఏర్పాటు చేయడం సంతోషకరమైన వార్త అయినప్పటికీ ఈ మండల మహిళలకు అందని ద్రాక్షల మిగిలిపోయింది ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని మండల ప్రజల సౌకర్యార్థం పరిగి నియోజకవర్గానికి అలాగే జిల్లా కేంద్రమైన వికారాబాద్ వరకు కరోనా సమయానికి ముందు ఏ విధంగా నడిపించే బస్సులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని మండల ప్రజలు కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

**బస్సులు లేక ఇబ్బందులు పడుతున్న మహిళలుః మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య**



చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు బస్సులు లేక మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అంతేకాకుండా ఉచిత బస్సుకు నోచ్చుకోలేకపోతున్నారని కరోనా సమయానికి ముందు మండలానికి ఆయా గ్రామాలకు వచ్చే బస్సులను యధావిధిగా నడిపించే విధంగా చూసి అలాగే మండల ప్రజల సౌకర్యార్థం కోసం పరిగి నియోజకవర్గానికి, వికారాబాద్ జిల్లా కేంద్రానికి బస్సులు నడిపించాలని అప్పుడే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత బస్సు కు గుర్తింపు వస్తుందని కావున నూతనంగా ఎన్నికైన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దీనిపై పరిగి,షాద్ నగర్,మహబూబ్ నగర్ డిపో మేనేజర్లతో మాట్లాడి మండల ప్రజల కోసం బస్సులు వేయించాలని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య కోరారు.

**మండల కేంద్రానికి బస్సులు నడిపించండి : మాజీ సర్పంచ్ ప్రమిళా**



మా గ్రామం మందిపాల్ గ్రామము చౌడపూర్ మండల కేంద్రానికి ఆనుకొని ఉంటుంది. కరోనా సమయానికి ముందు మండల కేంద్రమైన చౌడపూర్ గ్రామంతో పాటు మా గ్రామానికి షాద్ నగర్ డిపో బస్సు నవాబుపేట్ మీదుగా మందిపాల్, చౌడపూర్, కుల్కచర్ల మీదుగా కొస్గి వరకు షాద్ నగర్ డిపో బస్సు లాల్ పాడు మీదుగా జాకారం,చౌడపూర్,వీరాపూర్ నుండి మహబూబ్ నగర్ వరకు పరిగి డిపో బస్సు పరిగి నుండి కుల్కచర్ల, మందిపాల్, చౌడపూర్, మరికల్ మీదుగా మహబూబ్ నగర్ వరకు నడిపించే వారు కరోనా పోయిన తర్వాత అట్టి బస్సులను పునరుదించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చాలా మంచి నిర్ణయం అని అందుకోసం పాత బస్సులను పునరుద్దిస్తూ చౌడపూర్ మండలం ఏర్పడినందున కొత్తగా రెండు బస్సులను ఏర్పాటు చేయాలని మందిపాల్ మాజీ సర్పంచ్ ప్రమిల చంద్రశేఖర్ కోరారు.

**యధావిధిగా బస్సు నడిపించండి : కొత్తపల్లి మాజీ సర్పంచ్ నీరజ**



మా గ్రామం కొత్తపల్లి మా గ్రామానికి కరోనా సమయానికి ముందు మహబూబ్ నగర్ నుండి మరికల్ కన్మన్ కాల్వ మీదుగా మా గ్రామమైన కొత్తపల్లి వరకు రోజుకు ఆరు ట్రిప్పులు పల్లె వెలుగు బస్సు నడిపించేవారు.దీంతో మా గ్రామం తో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు కన్మన్ కల్వా మరికల్ గ్రామాల ప్రజలు విద్యార్థులు రైతులు సద్వినియోగం చేసుకునేవారు.కరోనా వచ్చినప్పటి నుండి ఇట్టి బస్సును బంద చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అంతేకాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ప్రయాణానికి మా గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల మహిళలు నోచుకోలేకపోతున్నారు.కావున ఇట్టి బస్సును యధావిధిగా నడిపిస్తూ మా గ్రామం నుండి మండల కేంద్రమైన చౌడాపూర్ మీదుగా పరిగి,వికారాబాద్ వరకు వెళ్లే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్ నిరజ వీరసింహారెడ్డి కోరారు.

**సరిపడా బస్సులు అందుబాటులో లేవు : పరిగి డిపో మేనేజర్ కరుణశ్రీ**



పరిగి నుండి వయా కుల్కచర్ల మీదగా చౌడపూర్, మరికల్, మహబూబ్ నగర్ వరకు బస్సులు గతంలో నడిచిన మాట వాస్తవమే కానీ ప్రస్తుతం డిపోలో సరిపడే బస్సులు అందుబాటులో లేకపోవడంతో బస్సు పంపించలేకపోతున్నాం. త్వరలో బస్సులు పునరుద్ధరిస్తామని తెలిపారు.

## శ్రీ సత్యసాయి ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రమును సందర్శన

### వివరాలు అడిగి తెలుసుకున్న బిజెపి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సినిమా సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్



పరిగి రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః సత్య సాయి ట్రస్టు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రము చాలా బాగుంది నిరుపేద కుటుంబాలకు ఈ టైలరింగ్ శిక్షణ దేవుడిచ్చిన వరం చదువుకొని ఉద్యోగాలు రాని అమ్మాయిలకు అబ్బాయిల కు మంచి ఉపాధి ఎవరిమీద ఆధారపడకుండా సొంతగా వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా సత్యసాయి ఉచిత కుట్టు మిషన్ అందరూ నేర్చుకుని గ్రామాలలో సొంతంగా టైలరింగ్ పెట్టుకునే వాళ్లకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ టైలరింగ్ వారికి కూడా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది ఆ పథకాలను కూడా ఉపయోగించుకొని సొంతంగా నిర్వహించుకోవాల్సిందిగా కోరారు సత్యసాయి ఉచిత టైలరింగ్ శిక్షణ నిర్వాహ కులు వెంకట్ రెడ్డి శ్రీశైలం సుభాన్ శ్రీనివాస్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కుల్కచర్ల మండలానికి 13 మంది గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియామకం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః గ్రామపంచాయతీలకు 13మంది గెజిటెట్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. కుల్కచర్ల తహసీల్దారు కుల్కచర్ల, లాల్ సింగ్ తాండ, రాంపూర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ చౌడాపూర్, భజ్యానాయక్ తాండ, ఆడవివెంకటాపూర్, చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులుకు ఈర్లవాగు తాండ, బొ్ౖరహెమ్మనాయక్ తాండ, గోగ్యానాయక్ తాండ, మక్తవెంకటాపూర్, లింగంపల్లి, జీయోలజిస్ట్ భాగ్యకు మందిపల్, వితలాపూర్, వాల్యానాయక్ తాండ, వీరాపూర్, ఎంపీడీఓ నాగవేణికి అల్లాపూర్, అంతారం, సాల్వీడు, బండవెల్కిచర్ల, పంచాయతీరాజ్ డీఈఈ లక్ష్మయ్యకు బిందెంగడ్డ, బోట్యానాయక్ తాండ, బోట్యానాయక్ తాండ, ఎంఈఓ హబీబ్ అహ్మద్ కు చాపలగూడెం, చెల్లాపూర్, చెరువుముందలి తాండ 'ఏ', చెరువుముందలి తాండ 'కే', మణికుమార్ ఘనపూర్, గోరిగడ్డ తాండ, హన్యానాయక్ తాండ, ఇప్పాయిపల్లి, కామునిపల్లి, డిప్యూటి తహసీల్దార్ రమేష్ కు ఎర్రగోవింద్ తాండ, దాస్యానాయక్ తాండ, ఎత్తుకాల్వతాండ, అనంతసాగర్, వ్యవసాయాధికారి వీరస్వామి, కుస్మసముద్రం, రాంరెడ్డిపల్లి, బండమీదితాండ, తిర్మలాపూర్, ఎంపీఓ ఖరీంకు ముజాహిద్ పూర్, పటేల్ చెరువు తాండ, పీరంపల్లి, పుట్టపహడ్, రాంనగర్ గ్రామపంచాయతీలను కేటాయించారు.

## మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం

### పీఏసీఎస్ చైర్మన్ పదవీని కైవసం చేసుకున్న కాంగ్రెస్



పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానంలో పాల్గొన్న డైరెక్టర్‌లు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్‌పై డైరెక్టర్‌లు అవిశ్వాసం ప్రవేశపెట్టారు. శుక్రవారం మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డైరెక్టర్‌లు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 13 మంది డైరెక్టర్‌లు ఉండగా అందులో 9 మంది శుక్రవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మానానికి హాజరై చేతులెత్తారు. చైర్మన్‌తో పాటు మరో ఇద్దరు డైరెక్టర్‌లు గైర్హాజరయ్యారు. శనివారం నూతన చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా చింతల రాజశేఖర్ నియామకం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02) : జాతీయ వినియోగ దారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ సహేరా భాను శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు సహేరా భాను మాట్లాడుతూ రాష్ట్రంలో విని యోగదారులు, మానవ హక్కుల ప ట్ల విస్తృతగా అవగాహన కల్పించే విధంగా పనిచేయాలని సూచించా రు. అనంతరం చింతల రాజశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు ఆర్కె జైన్, రాష్ట్ర అధ్యక్షురా లు డాక్టర్ సహేరా భానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం

- అక్రమ ఇసుక రవాణా బాగానే తగ్గిపోయింది
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి వెల్లడి




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటి రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః అక్రమ వ్యాపారులపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నాడు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అక్రమ వ్యాపారాలపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకుంటున్నామని అందుకుగాను టాస్క్ ఫోర్స్ ను కూడా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ కల్చర్ పెద్దగా లేదని,అక్కడక్కడ జరిగిన వెనువెంటనే కౌన్సిలింగ్ ఇస్తూ చర్యలకు పునుకుంటున్నామని ఆయన వెల్లడించారు. గంజాయి సరఫరా అక్కడక్కడ జరుగుతున్నా నిందితులను వెంటనే గుర్తించి అదుపులోకి తీసుకుంటున్నామని ఆయన అన్నారు. తాండూరు ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా బాగానే తగ్గిపోయిందని, ప్రభుత్వ బియ్యం అక్రమ రవాణా పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ఆయన వెల్లడించారు.

తాండూరుకు ఇంకా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారికంగా మంజూరు కాలేదని ఉన్న సిబ్బంది తోనే కొనసాగిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. తాండూరులో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను నియం త్రించడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన వెల్లడించారు.జిల్లాలోని వివిధ చోట్ల పోలీస్ షి టీమ్స్ బాగానే పనిచేస్తున్నాయని ఆయన వెల్లడించారు. జిల్లాలో జరిగిన సిఐ లు,ఎస్.ఐ లు సాధారణ బదిలీల్లో భాగంగానే బదిలీ అయ్యారని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇందులో ఎంతటి పెద్ద వారు ఉన్న కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్,తాండూరు టౌన్ రూరల్ సిఐ లు: సంతోష్ కుమార్,అశోక్,పలువురు ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## సర్పంచ్ అంబర్ సింగ్ ఆధ్వర్యంలో

# అభివృద్ధిలో మేడిగడ్డ ముందంజ

### మేడిగడ్డ సర్పంచ్, పాలకవర్గానికి ఘన సన్మానం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02 )ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ అంబర్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ గణనీయమైన అభివృఎద్ధి చెంది అభివృఎద్ధిలో ముందంజంలో ఉందని గ్రామ నాయకులు తెలిపారు. గ్రామపంచాయతీ పదవీకాలం ముగిసి తాజా మాజీలుగా మారిన సర్పంచ్ అంబర్ సింగ్, ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, వార్డు సభ్యులను శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పదవి కే విరమణ కానీ ప్రజాసేవకు కాదని పాలకవర్గం గుర్తించి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని వారు పిలువునిచ్చారు. అనంతరం సర్పంచ్ అంబర్ సింగ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజల సంపూర్ణ సహకారం తో గ్రామ పంచాయతీని తన శక్తి మేరకు అన్ని రంగాలలో అభివృఎద్ధి చేసినట్లు చెప్పారు. తన ఐదేళ్ల పదవీకాలంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మౌలిక వసతుల కల్పనలో భాగంగా గ్రామపంచాయతీలో పల్లె ప్రకృఎతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, సిసి రోడ్ల తో పాటు ప్రజలకు మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. అది గ్రామపంచాయతీ ప్రజల సంపూర్ణ సహకారంతోనే సాధ్యమైందని వారి సహకారాన్ని తాను ఎన్నటికీ మర్చిపోనని వివరించారు. కార్యక్రమంలో తాండ నాయక్ రవీందర్ నాయక్, నాయకులు శంకర్ నాయక్ పరమేశ్వర్ పాండు నాయక్ తావూరియా రాములు కృఎష్ణ వురుషోత్తం శ్రీను దేశ్య మణిపాల్ హనుమ రఘు జయరాం రమేష్ సిమ్రాన్ సోంల నరేష్ నందు రవీందర్ రాజు నవీన్, ఎంపీఓ శ్రీలత, గ్రామ కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతారంలో సీజ్ చేసిన రైస్ మిల్ తెరిచిన వ్యాపారి

- కార్యదర్శి గేటు తాళం వేసి సీల్ వేసినా ఫలితం శూన్యం
- పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న రైస్ మిల్ ఓనర్
- ఎలాంటి అనుమతులు లేకుండానే కొనసాగించే యత్నం



రైస్ మిల్లో నిల్వ చేసిన ధాన్యం బస్తాలు

తాండూరు రూరల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 02)ః తాండూరు మండలం అంతారం గ్రామంలో అనుమతులు లేకుండా రైస్ మిల్ ప్రారంభించిన విషయం తెలుసుకున్న – పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ సంఘటనా స్థలానికి చేరుకుని అనుమతి పత్రాలు చూపించాలని కోరారు. ఇందుకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని మీకెందుకు చూపించాలని వ్యాపారి బదులివ్వడంతో పంచాయతీ కార్యదర్శి నిబంధనల ప్రకారం నోటీసు రైస్ మిల్ గేటుకు అంటించారు. అనంతరం గేటుకు తాళం వేసి సీజ్ చె శారు. రైస్ మిల్ నడపడానికి కావాల్సిన పలు శాఖల అనుమతి పత్రాలు పంచాయతీ అనుమతులు, ప్రభుత్వానికి చెల్లించిన రసీదులు, పలు అనుమతి పత్రాలు చూపించాలని రైస్ మిల్ యజమానికి నోటీసు ద్వారా తెలిపినట్లు పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా రైస్ మిల్ వద్ద భారీ ఎత్తున వరి ధాన్యం బస్తాలు నిల్వ చేశారు. రైస్ మిల్లో బయట, లోపల పెద్ద ఎత్తున ధాన్యం బస్తాలు నిల్వ చేసి ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్న యజమానిని సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సీజ్ చేసినా వెంటనే యజమాని తాళం తొలగింపు చేశారు.

గేటు తెరిచి అధికారులు ఆదేశాలను పాటించకుండా రైస్ వి ల్లో పలు యంత్రాలను ఉపయోగించి పనులు ప్రారంభించారు. సీజ్ చేసినా రైస్ మిల్ సంబంధించి అనుమతి పత్రాలు చూపించకుండానే యజమాని దౌర్జన్యంగా తాళం తొలగించారని మరో నోటీసు అందిస్తామని కార్యదర్శి ఇస్మాయిల్ పేర్కొన్నారు. మరోవైపు రైస్ మిల్ నడిపే వ్యాపారి తన పేరు సంతోష్ కుమార్ ఉండగా తన తండ్రి పేరు రవిగౌడ్ అంటూ కార్యదర్శిని బొల్తా కొట్టించాడు. ఈ వ్యాపారి తప్పుడు సమాచారం అందించి రైస్ మిల్ నడిపేందుకు పలు నేతల పేర్లు వాడుకుని అధికారులను బొల్తా కొట్టిస్తున్నాడు. రైస్ మిల్ నిర్వహణ కోసం పలు శాఖల అనుమతులు అధికారులకు అందించకుండానే రైస్ మిల్ ప్రారంభానికి సిద్ధం చేస్తున్నా రైస్ వి కల్లు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. మండల అధికారులు రైస్ మిల్ సీజ్ చేసిన విషయంలో వివరణ కోరగా తమకు తెలియదని గ్రామ కార్యదర్శికి తెలుసని దాటవేశారు.



అంతారంలో ఏర్పాటు చేసిన రైస్ మిల్

# పంచాయితీ.... ప్రత్యేక పాలన

- బాధ్యతలు చేపట్టనున్న .. ప్రత్యేక అధికారులు
- స్పెషల్ ఆఫీసర్ల తో పాటు కార్యదర్శులతో సమావేశం
- ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 02): గ్రామపంచాయతీలలో నేటి నుండి ప్రత్యేక అధికార పరిపాలన కొనసాగుతుంది. శుక్రవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతనత నాతో స్పెషల్ అధికారులతో మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంచాయితీ పాలకవర్గాల గడువు ముగియడంతో పల్లెల్లో పాలన అధికారుల చేతుల్లోకి వచ్చింది. దాదావు ఎంపిటిసి పరిధి ఉన్న రెండు గ్రామాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ని నియమించారు.

యాచారం. చౌదర్పల్లి యాచారం ఎంపీడీవో జి విజయలక్ష్మి.2 మాల్. నల్లవెల్లి. ఎంపీ ఓ ఉమారాణి.3 మేడిపల్లి. మల్కిజ్ గూడ. బి రాజు. గ్రా .4 నంది వనపర్తి. అయ్యవారిగూడెం. కే శ్రీనివాస్గ్రా. 5 గునుగల్. గడ్డ మల్లయ్య గూడ. తహసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి.6 చింతపట్ల. మొండి గౌరెల్లి. వ్యవసాయ మండల అధికారి. జి సందీప్ కుమార్.7 కొత్తపల్లి. తక్కల్లపల్లి. ఎన్ రజిత . 8 కురుమిద్ద. నాజిక్ సింగారం. బి జయలక్ష్మి ( ఇరిగేషన్) 9 మంతన్ గౌరెల్లి. కేసి తండా. ఎండి ఉస్మాన్. పంచాయత్ రాజ్ .10 తాడిపర్తి. నానక్ నగర్. కే సునీత. ఇరిగేషన్ అధికారి.11. చింతుల్ల. ధర్మానగూడ. డిప్యూటీ తహసిల్దార్ కీర్తిసాగర్ .12 తమ్మలోనీ గూడ. తక్కల్లపల్లి తండా. ఎస్ మంజుల ఇరిగేషన్ అధికారి మండలంలోని 24 గ్రామపంచాయతీలకు 12 మందిని ప్రత్యేక అధికారులను పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది.

**అభివృఎద్ధి కుంటుపడుతుందని ప్రజలు అసహనం**

పల్లెల్లో సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు పెట్టకపోవడంతో పల్లెల్లో అభివృఎద్ధి కొంటుపడుతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారులతోటి పరిపాలన కొనసాగించడం ప్రజా సమస్యలు తీరుతాయా అన్నట్టుగా అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎన్నికలు వెంటనే జరపాలని కోరుకుంటున్నారు.



# ఎస్సై కుప్పగిరి లింగంకు సన్మానం



కేశంపేట మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2) : కేశంపేట ఎస్సైగా శుక్రవారం పదవి బాధ్యతలు తీసుకున్న కుప్పగిరి లింగంను కేశంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు యెన్నం శ్రీధర్ రెడ్డి, వశిష్ట విద్యాలయం కరస్పాండెంట్ యెన్నం శ్రీకాంత్ రెడ్డి, అశోక్ రెడ్డి కన్వెన్షన్ హాల్ యజమాని కిరణ్ కుమార్ రెడ్డి,రమణ రెడ్డి లు పూలమాలతో, శలువలతో ఎస్సైని సత్కరించారు.

# కులగణనకు చర్యలు తీసుకోవడం హర్షణీయం

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీ.రవీంద్రచారి**



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): బీసీ కులగణనకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీ.రవీంద్రచారి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు మేలు చేసే విషయంలో సీఎం రేవంత్రెడ్డి దేశంలోని అన్నీ రాష్ట్రాల ముఖ్యమంత్రుల కు ఆదర్శంగా నిలుస్తారన్నారు. కులగణను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని, వచ్చే శాసన సభ సమావేశాల్లోనే కుల గణన బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. కుల గణన చేపట్టడం బీసీలు చరిత్రలో మర్చిపోలేరన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలన్నారు.

# గ్రూపులుగా కాకుండా కలిసికట్టుగా పని చేయాలి

**● మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః బీఆర్ఎస్ నాయకులు గ్రూప్ లుగా కాకుండా కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గౌలీకార్ ఫంక్షన్ హాల్లో వికారాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...

రాజకీయ పార్టీలకు నాయకులకు కార్యకర్తలే పట్టు కొమ్మలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ప్రభుత్వ పథకాలను కార్యకర్తల గుండా కాకుండా ఆన్లైన్ విధానంతో లబ్ధిదారులకు చేరే విధంగా చర్యలు తీసుకుందన్నారు. దీంతో కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందని వాపోయారు. తత్ఫలితంగా బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందన్నారు. ఈ విషయాలన్నీ పార్టీ అధిష్టానం గుర్తించిందన్నారు. పార్టీలో జరిగిన పొరపాట్లను అధిష్టానం సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. పార్టీ ఏ ఒక్క కార్యకర్తను బయట పంపడానికి సిద్ధంగా లేదన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై అధిష్టానం సరైన సమయంలో చర్య తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ 1.38 ఓట్ల శాతంతో ఓటమిపాలైందన్నారు. 119 అసెంబ్లీ స్థానాలు 39 స్థానాలు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్న విషయం కార్యకర్తలు మరువద్దన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థులు గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పార్టీ తరపున పోటీ చేసే సెట్టింగ్ ఎంపీ అయినా డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ని మళ్లీ గెలవడానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

**అనంతరం టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,**
**వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ..**



ముఖ్యమంత్రిగా కాకుంటే కెసిఆర్ కాకుంటే వికారాబాద్ జిల్లా ఏర్పాటు అయ్యేదా అని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో 235 కోట్ల రూపాయలతో ప్రభుత్వ మెడికల్ కళాశాల గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో రాకపోకలు సాగించడానికి 96 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగేందర్ గౌడ్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, వికారాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు చంద్రకళ, మున్సిపల్ కౌన్సిలర్లు, జెడ్పిటి సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# సురేశ్‌భర్త్‌డేకు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి02) మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందినఎంపిటీసి-2 స్వప్నసురేశ్‌కు తెలంగాణా అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ భర్త్‌డే శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించారు. ఎంతో కాలంగా ప్రసాద్ కుమార్‌కు అనుచరుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకుఎంతో కృషిచేసి ప్రసాద్కుమార్ గెలుపుకు ఎంతో కృషిచేసినాస్వప్నసురేశ్‌కు ప్రసాద్‌కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపినట్లు సురేశ్‌తెలిపారు.రాబోయే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ సత్తాచాటుతామని ఆయన తెలిపారు.

# ప్రజాసేవతోనే గుర్తింపు

## ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్



సర్పంచ్‌లను సన్మానించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): ప్రజాసేవతోనే చిరకాలం గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో శుక్రవారం కొడంగల్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 26 గ్రామాల పంచాయతీ సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులను అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమన్నారు. ఐదు సంవత్సరాల పాటు సర్పంచ్‌లుగా గ్రామాల అభివృద్ధికి సేవలందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, ఎంపీడీవో పాండు, పీఏసీఎస్ చైర్మన్ కట్కం శివకుమార్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, ఎంపీవో శ్రీనివాస్, ఏపీయం రాములు, నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తాం.. అధైర్య పడొద్దు...

## జడ్పీ చైర్మెన్ పట్నం సునితా రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డి.

ధారూర్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తామని ఎవరూ అధైర్య పడొద్దని జడ్పీ చైర్మెన్ పట్నం సునితా రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో మండల సర్పంచ్ లఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మెన్ సునీతా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పి,సునీత మహేందర్ రెడ్డి, ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి లతో కలిసి సర్పంచ్ లను శాలువా, పూలదండలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని సభ దృష్టికి తీసుకు వచ్చారు.గ్రామాలలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు,నీటి సరఫరా,స్మశాన వాటికలు, కంపోస్టు షెడ్లు, రైతు వేదికలు,హరితహారం, ప్రకృతి వనాలు,పల్లె గృహస్పతి ప్రకృతి వనాలు,రోడ్డు కిరువైపులా చెట్లు నాటడం ట్రాక్టర్ కొనుగోలు తదితర అభివృద్ధి పనుల కోసం లక్షల రూపాయలు అప్పు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని తెలిపారు.చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మేము బాగుపడ్డ సర్పంచ్ లము కాదని భంగపడ్డ సర్పంచ్ లమని మాజీలు కావచ్చు కానీ మేము గ్రామాలలో చేసిన పనులు స్థిర స్థాయిగా మిగిలి పోతాయని అన్నారు.సర్పంచ్ లను ఆదుకొని అభివృద్ధి కోసం ఖర్చు చేసిన బిల్లులు ఇప్పటివరకు రాలేదని బిల్లులు వచ్చేలా సహాయం చేయాలని మండల సర్పంచ్ లు ఆమెను ని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ లు అంటే గ్రామాలకు ప్రథమ పౌరులని సర్పంచ్ లకు ఉన్న బాధలు ఎవరికి ఉండవని ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో ఎన్నో పనులు ఉంటాయని ఆమె అన్నారు.ఈసారి సర్పంచ్ లకు ఎక్కువ పనిభారం పెరిగిందని కష్టపడటం వల్లనే ప్రస్తుతం గ్రామాలు కళకళలాడుతున్నాయని అన్నారు.గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని నష్టపోయారని కొందరి వల్లనే ఈ నష్టం జరిగిందని అధికారులు కూడా కష్టపడ్డారని పనులు తొందరగా చేయించాలని అధికారులకు సర్పంచ్ లకు వత్తిడి ఉండేదని అన్నారు.సర్పంచ్ లను వెంబడి పడి మరి తొందరగా పనులు చేయించారు కానీ ఎంబీలు కూడా రికార్డులు చేయలేదని పనులు పూర్తి చేయించి ఎంబి రికార్డులు చేయలేదని రాష్ట్రంలో బిల్లులు సరియైన సమయంలో రాక 13 మంది సర్పంచ్ లు అప్పుల బాధతో చనిపోవడం బాధాకరమని ఇక్కడ లేదు కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చనిపోయారని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో ఎంబీలు రికార్డు చేయలేదని చేసిన పనికి రికార్డు చెయ్యకపోవటం ఏమిటని అన్నారు.అధికారులు 35 సంవత్సరాలు సేవ చేస్తారని ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రమాణ స్వీకారం వీడ్కోలు సహజమేనని కొంతమంది అధికారుల వల్ల ఎంబీలు రికార్డు ఆలస్యం జరిగిందని ఎవరు అధైర్య పడవద్దు చేసిన ప్రతి పనికి బిల్లులు వచ్చేలా కృషి చేస్తానని డిఎంఎఫ్టి ద్వారా సహాయం అందించి నిధులు విడుదల చేయిస్తాం ఎవరూ భయపడవలసిన అవసరం లేదని జెడ్పి చైర్ పర్సన్ పి,సునితా మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జైదుపల్లి హనుమంత రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్ల నందు,మండల అభివృద్ధి అధికారి చెన్నారెడ్డి,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,మాజీ ఉప సర్పంచ్ యునుస్,మాజీ ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేకాధికారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ప్రత్యేకాధికారి రియాజ్ అహ్మద్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి రియాజ్ అహ్మద్‌ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. శుక్రవారం ప్రత్యేకాధిరిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ స్వాతి భర్త అంజి, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, జె.నరేందర్, బి.లక్ష్మప్ప, సి.సాయిలు, జీ.మహేశ్, జనార్ధన్, ఎన్.శ్రీను, గ్రామస్థులు శాలువాతో సన్మానించారు.

# డిప్యూటి తహసీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



డిప్యూటి తహసీల్దార్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): కొడంగల్ డిప్యూటి తహసీల్దార్ సురేశ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సి.బాల్‌రాజ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డి.ప్రకాశ్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌లు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్, వార్డు సభ్యులను ఆత్మీయ వీడ్కోలు సన్మానం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు గ్రామ పెద్దలు మరియు యువకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల ఉప సర్పంచ్ నాగరాణి ఎంపీటీసీ అనురాధ నర్సింలు సాయిలు రాములు మల్లేష్ రాకేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో 'ప్రత్యేక' పాలన షురూ...

● సర్పంచుల ఎన్నికలు జరిగేవరకు ఇక ఆలనా - పాలన ప్రత్యేక అధికారుల సమక్షంలోనే...



జిల్లాలోని మజీద్ పూర్ గ్రామంలో భాద్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారిణి పూర్ణిమ సింఫ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,02):పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో ఉన్న 5 మండలాలకు సంబంధించిన 61 పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. శుక్రవారం జిల్లాలోని మేడ్చల్,షామిర్ పేట,మూడు చింతల పల్లి,కీసర, ఘట్కేసర్ మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో అధికారులు బాధ్యతలు చేపట్టారు. ఐదేళ్లుగా పదవుల్లో కొనసాగిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు తమ పదవీకాలం ముగియడంతో మాజీలయ్యారు. ఇకపై ప్రత్యేకాధికారి పాలనలోనే పంచాయతీలు కొనసాగనున్నాయి. జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏఈలు, ఏవో లు, ఏఈవోలు, సూపరింటెండెంట్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఐకేపీ ఏపీఎంలు, ఏపీవోలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, ప్రధానోపాధ్యాయులను కూడా కొన్నిచోట్ల ప్రత్యేక అధికారులుగా నియమించారు. జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలకు ముఖ్యమైన అధికారులను, చిన్న పంచాయతీల్లో ఆ స్థాయి తగ్గ అధికారులు కు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలు నిర్వహించేదాకా వారే పరిపాలన కొనసాగించనున్నారు.

కాగా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ప్రత్యేకాధికారి ఆధీనంలో పని చేయాల్సి ఉంటుంది. పార్లమెంటు ఎన్నికల తర్వాత పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో అప్పటి దాకా ప్రత్యేక అధికారులే పంచాయతీల ఆలనా, పాలనా చూడాల్సి ఉంటుంది. వచ్చే వేసవి సీజన్‌లో తాగునీటి సమస్య అధికారులకు ఓ సవాల్‌గా మారనుంది. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు సరిగా నీరు అందడం లేదు,చాలా గ్రామాలు త్రాగు నీటి కోసం స్థానికంగా ఉన్న గ్రామాల్లో వాటర్ ప్లాంట్ల మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యలపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంటుంది. అలాగే ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజల నుంచి వివిధ సంక్షేమ పథకాల కోసం తీసుకున్న దరఖాస్తుల పరిశీలన తర్వాత లబ్ధిదారుల ఎంపిక, వారికి పథకాలు అందించే బాధ్యతలన్నీ ప్రత్యేకాధికారుల చేతుల మీదుగానే జరుగనున్నాయి. దీంతో వీరిపై మరింత భారం పడనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుంది.

## ఉపాధి, ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేయడం శుభపరిణామం- ఎంపీపీ వైయస్సార్

● కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు ● పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి రూ.25,639 కోట్లు ●15వ ఆర్థిక సంఘం గ్రాంటు రూ.3,200 కోట్లు ● రాష్ట్రంలో రైల్వేపై పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి ● రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు సహకరించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్, కేంద్ర పర్యటక శాఖ మంత్రివర్యులు జి కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 02):మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి బడ్జెట్ సమావేశంపై పత్రిక విలేకరుల తో మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు రాష్ట్రానికి అనుకూలంగా ఉన్నాయని, కేంద్ర పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి రూ.25,639 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో పన్నుల వాటా కింద తెలంగాణకు రూ.23,400 కోట్లు కేటాయించారని. ఈసారి మరో రూ.2,239 కోట్లను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. ఇక కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి రూ.19,760.59 కోట్లు.15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు స్థానిక సంస్థల గ్రాంటు కింద రాష్ట్రానికి మరో రూ.3,200 కోట్లలను కేటాయించారని. తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలు, భద్రత ప్రాజెక్టుల కోసం రూ. 5071 కోట్లు. 2021- 22 బడ్జెట్‌లో రూ. 2420 కోట్లు కేటాయించగా.. ఇప్పుడు దానిని రెండు రెట్లు పెంచినట్లు తెలిపారు. 2024- 25 ఆర్థిక ఏడాదికి సంబంధించిన బడ్జెట్ 109 శాతం పెరిగి రూ. 5071 కోట్లకు చేరినట్లు తెలిపారు. తెలంగాణలో 100 శాతం విద్యుదీకరణ పూర్తయినట్లు తెలిపారు. రాష్ట్రంలో రైల్వేపై పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి పీఎం శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు సహకరించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ గారికి మరియు కేంద్ర పర్యటక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు జి కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

● తన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికే సి.ఎం.ను కలిస్తే తప్పేముందంటున్నాడు ● కల్వకుంట్ల కుటుంబంలా - మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు పదవులు ● టి.పి.సి.సి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఫిబ్రవరి,0 2): తాను చేసిన భూ కబ్జాలు, అవినీతి నుండి తప్పించుకోవడానికి మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేముందని దిగజారుడు మాటలు మాట్లాడి మేడ్చల్ జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని పి.సి.సి రాష్ట్ర ఉపాధ్యాక్షులు , మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి, పేదల భూములు ఆక్రమించుకొని కాలేజీలు, యూనివర్సిటీలు, బంగ్లాలు నిర్మించి అవినీతికి పాల్పడ్డ చరిత్ర మల్లారెడ్డిదన్నారు. సరైన విద్యాప్రమాణాలు పాటించకుండా, ఎంతో మంది విద్యార్థుల ఆత్మహత్యలు, మరణాలకు కారకుడైన రియల్ ఎస్టేట్, విద్యా నేరగాడు మల్లారెడ్డి అన్నారు. ఇప్పటికే తనకు, తన అల్లుడికి ఎమ్మెల్యే (రాజశేఖర్ రెడ్డికి ) ఉండగా సిగ్గు లేకుండా తన కొడుకును కూడా మల్కాజిగిరి ఎం.పి గా పోటీ చేపించాలని చూస్తున్నారని వజ్రేష్ విమర్శించారు. తన కుటుంబం కూడా కె.సి.ఆర్ కుటుంబంలా కావాలని కలలు కంటున్నారని ఆరోపించారు. మల్కాజిగిరి ఎం.పి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని మల్లారెడ్డి దిగుజారుడు మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ ఎన్నికల్లో మల్లారెడ్డికి చావు దెబ్బ తప్పదని హెచ్చరించారు. కీసర గుట్ట దేవస్థాన ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది తప్ప ఎమ్మెల్యే కాదని, అతను కూడా ఒక అతిథి మాత్రమే అని గుర్తు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకే మల్లారెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని వజ్రేష్ యాదవ్ హెద్దేవా చేశారు. ఎప్పటికైనా మల్లారెడ్డి, ఆయన కుంటంబం జైలుకు వెల్లడం ఖాయమన్నారు.

## పీర్జాదిగూడలో ప్రోటోకాల్ వివాదం

● మున్సిపల్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు. ● అభివృద్ధి కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించారా? ● పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం. ● నోరు మెదపని కమీషనర్. ● పనులు చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు మేయర్ జోబులోంచి చెల్లిస్తారు.



మేడిపల్లి ఫిబ్రవరి 02 సూర్య న్యూస్: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ జక్కవెంకట్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నట్లు.. అందుకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ నిధుల నుంచి కేటాయించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమాలకు అన్ని తానే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయంలో కమీషనర్ సైతం నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.. డిప్యూటీ మేయర్ అయిన తనకు అభివృద్ధి కార్యక్రమాలకు సమాచారం కాని ఆహ్వానం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్పోరేషన్ లో నిధులు లేకుండా వ్యవస్థను నిర్వీర్యం చేసిన మహానుభావుడు మేయర్ గారు తన ఏకపక్ష వైఖరి కారణంగా పార్టీ లోను తప్పడం లేదన్నారు. తన వర్గం కార్పోరేట్లకు ఒకలా మరోకరికి మరోలా ప్రవర్తించడం విచారకరమన్నారు... ఈ ప్రోటోకాల్ విషయాన్ని జిల్లా అధికారులు, పార్టీ అధిష్టానం తీసుకవేళ్తమని... అవసరమైతే కాంట్రాక్టర్లకు చెల్లింపులపై సమగ్ర విచారణ అధికారులతో పాటు రానున్న కౌన్సిల్ లో ప్రతి చెల్లింపులు,నిధుల దుర్వినియోగంపై కార్పొరేటర్లతో కలసి నిలదిస్తామని హెచ్చరించారు.

## ఉప్పర్ పల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02) : ఎన్నో సంవత్సరాలుగా రాతిబండ తో నిర్మాణం చేపట్టి కొన్ని నెలల క్రితమే పెద్దమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్ట జరిగింది. పెద్దమ్మతల్లి ఆలయంలో గుర్తు తెలియని నలుగురు దుండగులు చొరబడి హుండిని ఎత్తుకెళ్లిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి గుర్తు తెలియని నలుగురు దుండగులు ఉప్పర్ పల్లి గ్రామ చివరిలో పెద్దమ్మ తల్లి ఆలయంలోకి చొరబడి హుండీని ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం ఆలయ నిర్వహకులు వచ్చి చూడగా ఆలయంలో హుండీ కనిపించకపోవడంతో విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

అవుషాపూర్ గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 02):ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినట్లు అవుషాపూర్ గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అవుషాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పదవికాలం పూర్తయిన సందర్భంగా ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డిని శుక్రవారం ఆ గ్రామ ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ కూలీలు ఆమె నివాసం వద్ద కలిసి శాలువాతో సత్కరించారు. కావేరీ మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తన పట్ల పెట్టుకున్న నమ్మకం, విశ్వాసాన్ని వమ్ము చేయకుండాఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, తన భర్త ఏనుగు మచ్చేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, అభిమానుల సహకారంతో నిరంతరం గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేసినట్లు తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# అంతారంలో త్రాగునీటి పైపులైన్‌పైనే మెట్ల నిర్మాణం

- పైపులైన్ పక్కనే మరుగుదొడ్డి రింగుల ఏర్పాటు
- అధికారులకు ఫిర్యాదు



ఇంటి ముందు మెట్ల నిర్మాణం చేపడుతున్న దృశ్యం

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః తాండూరు మండలం అంతారం గ్రామంలోని కొత్త కాలనీలో నివసిస్తున్న ఎత్తరి కృష్ణయ్య అనే వ్యక్తి ప్రభుత్వ స్థలంలో గతంలో గ్రామ పెద్దలు మూడు గదులు నిర్మించుకుని నివాసం ఉండేందుకు స్థలాన్ని ఇచ్చారు. దీంతో ఆయన ఇళ్లు నిర్మించుకుని ముందున్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా మరో గది నిర్మించుకున్నాడు. ఆ గది పక్కనే గ్రామంలోకి తాగునీటి సరఫరా చేసే మేయిన్ పైపులైన్ సమీపంలోని తాగునీటి బ్యాంకు ద్వారా ఏర్పాటు చె శారు. ఇట్టి పైపులైన్ ద్వారానే గ్రామమంతా తాగునీటి సరఫరా జరుగుతుంది. గత కొన్ని నెలల క్రితం కృష్ణయ్య ఎవ్వరికి చెప్పకుండా తాగునీటి పైపులైన్ పక్కనే మరుగుదొడ్డికి అవసరమయ్యే రింగులను దించాడు. సమయంలో మేయిన్ పైపులైన్ లీకేజీ కావడంతో పంచాయతీ సిబ్బందికి తెలియకుండానే ఇతర వ్యక్తులతో పైపులైన్ మరమ్మత్తులు చేయించాడు. ఇంట్లోకి నల్లా కనెక్షన్ వేసుకున్నాడు. అప్పట్లోనే గ్రామస్తులంతా మరుగుదొడ్డి రింగులు లీకేజీ అయితే తాగునీటి పైపులైన్ కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురవుతారని పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. అధికారి చెప్పినా వినకుండా అలాగే పనులు పూర్తి చేయించాడు.

తాగునీటి పైపులైన్ పైనే గత రెండు రోజుల నుంచి ఇంటిపైకి ఎక్కేందుకు మెట్లు నిర్మాణం చేపట్టాడు. ఈ విషయం పంచాయతీ ప్రత్యేకాధికారి విజయేందర్, ఎంపీఓ రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ అక్రమంగా తాగునీటి పైపులైన్ పైన మెట్లు నిర్మించిన వారికి నోటీసులు అందించారు. గతంలో కూడా అక్రమంగా గది నిర్మించిన నోటీసులు ఇచ్చినా కూడా పట్టించుకోకుండా పూర్తి చేశాడు. ప్రస్తుతం ఈ ఇంటి ముందు గ్రామస్తులు చనిపోతే సమీపంలో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేసి ఇట్టి ప్రభుత్వ స్థలంలో మృతుల కుటుంబాలకు సేద తీరేందుకు ఉండేది. ప్రస్తుతం కృష్ణయ్య ప్రజలకు అవసరమయ్యే స్థలాన్ని కూడా కబ్జా చేసి ప్రహారి నిర్మాణానికి యత్నిస్తున్నాడు. ప్రజలకు అవసరమయ్యే ప్రభుత్వ స్థలాన్ని ప్రజలకు నిత్యం వాడుకునే తాగునీటి పైపులైన ను కాపాడేందుకు కబ్జాకు పాల్పడిన ప్రభుత్వ స్థలాన్ని కాపాడి గ్రామస్తులకు ఉపయోగించుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సర్పంచుల పదవీకాలం ముగియడంతో

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం





యాలాల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః మండల పరిధిలోని పగిడిపల్లి, దేవనూర్, ముద్దాయి పేట్ ,గ్రామపంచాయతీ సర్పంచులు కోస్గి వరలక్ష్మి వెంకటేష్, ఆకుల శివ కుమార్, కృష్ణయ్య గౌడ్ పాలకవర్గం సభ్యులను పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేశారని వారి సేవలను మర్చిపోలేము అని సర్పంచుల పదవి కాలం ముగియడంతో గత ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో శ్రమించారని కొనియాడారు. మరి సేవలు చిరాకాలనిగా నిలిచిపోతాయని అన్నారు. ఆదర్శవంతంగా,పగిడి పల్లి,దేవనూర్, ముద్దాయి పేట్,గ్రామ పంచాయతీలకు అత్యధిక నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి బాటలో ముందు వరుసలో నిలిపిన ఘనత గ్రామలను మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత అన్నారు. గ్రామాలను సర్వతో ముఖాభివృద్ధికి గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరించిన పాలకవర్గం సభ్యులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పదవీకాలంలో సుపరి పరిపాలన చేసే అవకాశం కల్పించిన గ్రామస్తులందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన ఉప సర్పంచులు ఎంపీటీసీలు పగిడిపల్లి ఉప సర్పంచ్ రవీందర్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, ఇతర ప్రజా ప్రతినిధులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు పగిడిపల్లి ఉదయ్ కుమార్, ఉప సర్పంచ్ రవీందర్ గౌడ్ దేవనూర్ పావని,



ముద్దాయిపేట్ కిరణ్ కుమార్ పగిడిపల్లి గ్రామ యువకులు కోట అంజిలప్ప, కొత్త గోల అశోక్,కొండి అంజిలప్ప, చిన్న రాములు, అప్తగిరి రాజు, కోస్గి రాములు, నరహరి గౌడ్, దేవనూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెట్లీ ఆశన్న,యువ నాయకులు ప్రవీణ్ కుమార్,మెట్లీ కృష్ణ,నరసింహ, వార్డు సభ్యులు కోట ఈరమ్మ, చంద్రమ్మ, పుష్పమ్మ, పి రాములు, తదితర గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మా శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్న ప్రజలు

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో ఉన్న మా శారద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిం నిర్వహించారు. ఆసుపత్రి డైరెక్టర్ రాజశేఖర్ ఈ హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల జ్వరాలు, బిపి/ షుగర్, గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్స్, శరీరం పై గడ్డలు /కణతలు, పైల్స్ / హెర్నియా, ఫిస్టులా, థైరాయిడ్, గొంతు నొప్పి, టాన్సిల్స్, గర్భసంచి గడ్డలు, తెల్ల బట్ట సమస్య, పక్షవాతం /తిమ్మిర్లు, మూర్ఛ వ్యాధి, సాధారణ తలనొప్పి/ మైగ్రేన్, మూత్రంలో మంట, కిడ్నీలో రాళ్లు, నడుము నొప్పి, మోకాలు / కీళ్ల నొప్పులు వంటి అన్ని అనారోగ్య సమస్యలకు ఉచితంగా చెకప్ చేయడం జరుగుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో 200 మంది ప్రజలు ఉచితంగా హెల్త్ చెకప్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకర్, డాక్టర్ చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామ ప్రత్యేక అధికారిగా ఎంఈఓ హరిశ్చంద్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామ పంచాయతీలో, ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాధికారి హరిశ్చందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కొరకు కృషి చేస్తూ సహకరిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోమలింగం,సెక్రటరీ రాములు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపేట ఆనందం,జీడి లింగం,తదితరులు గ్రామస్థులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు వీరే

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః గ్రామాల్లో ప్రత్యేక పాలనకు అధికారులను నియమించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో చెన్నారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో మండలంలోని 32 గ్రామపంచాయతీలకు అధికారులను నియమించిందని ఆయన తెలిపారు. కేరెల్లి,ధారూర్ మున్నూరు సోమవారంకు ...మల్లేశం, కుమార్ పల్లి మైలారం నాగారంకు డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్ వీరబద్రారావు, అల్లాపూర్,గడ్డమీదిగంగారం, నాగసముందర్,రుద్రారం,లకు డివైఈఈ రత్న ప్రసాద్, ధర్మాపూర్, కొండాపూర్, హౌస్ పల్లి,కుక్కింద,తహసిల్దార్ భువనేశ్వర్,నాగ్సాన్ పల్లి తరిగోపుల,ధారూర్ స్టేషన్, దోర్నాల్,ఎంపీడీవో చిన్నారెడ్డి, అంపల్లి,చింతకుంట, గురుదొడ్ల పిసిఎం తాండ, ఎంపీఓ షఫీ ఉల్లాఖాన్,అంతారం, మోమిన్ కలర్, మోమిన్ కుర్దు, రాజాపూర్,నాయబ్ తహసిల్దార్ విజయ్ కుమార్, నర్సాపూర్,అల్లిపూర్, ఎబ్బనూర్, ఏడిఏ వినోద్ కుమార్, హరిదాస్ పల్లి, గట్టేపల్లి, రాంపూర్,ఏవో ఝాన్సీ లను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

## బూామోళ్ల కృష్ణయ్యకు ఘోర అవమానం

- స్టేజీ పై నుండి దింపిన పార్టీ నాయకులు
- మాజీ ఎమ్మెల్యేపై ఫైర్ అయిన బి. కృష్ణయ్య



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు బి. కృష్ణయ్యకు ఘోర అవమానం జరిగింది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఆధ్వర్యంలో పట్టణంలని గౌలీకర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరైనారు. కార్యక్రమంలో బి. కృష్ణయ్య వేదిక పై కూర్చోబోతుండగా అదే పార్టీకి చెందిన నాయకులు బలవంతగా వేదికపై నుండి దింపేశారు. మరి కొందరైతే అతన్ని బూతు మాటలు తిడుతూ సమావేశం నుండి గెట్టేయండీ అంటూ బయటికి తోసేశారు. మాజీ ఎమ్మెల్యే ఓటమికి కారణం అయిన అతడు సమావేశంలో ఉండటానికి వీళ్లు లేదని పలువురు నాయకులు మొండికేశారు. అందరు కలిసి సమావేశం నుండి అతన్ని బయటికి గెంటేశారు. దీంతో అతన్ను పలువురు నాయకులపై ఫైర్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులు తనను కావాలని సమావేశం నుండి బయటికి గెట్టేంశారని మండిపడ్డారు.

## పేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః దోమ మండలపరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన సంద వినోదమ్మా అకాల మరణం చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించి, అన్ని విధాలుగా అండగా ఉంటామన్ని కుటుంబానికీ భరోసా ఇచ్చారు. గ్రామా కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు ,బోయిని చంద్ర శేఖర్, గుడిసె రాము.బాల్ రాజ్ , ఉదాన్ రావు పల్లి యాదయ్య, బ్యాగారి ప్రభు,ఉవగుంట యాదయ్య,రమేష్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో టీఎన్జీవోస్ పాత్ర కీలకం

**★ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మరం జగదీశ్వర్**



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః వికారాబాద్,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో టీఎన్జీవోస్ పాత్ర కీలకమని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మరం జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మరం జగదీశ్వర్ మాట్లాడుతూ.... టీఎన్జీవోస్ కార్యవర్గ సమావేశంలో అన్ని సమస్యలపై చర్చించడం జరిగిందని, వికారాబాద్ జిల్లా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అన్నారు. టీఎన్జీవోస్ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక భూమిక పోషించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం టీఎన్జీవోస్ కృషి చేసిందని, టీఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మేనిఫెస్టోలో సైతం ఉద్యోగుల సమస్యలు పెట్టడం, మంత్రివర్గం సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. టీఎన్జీవోస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తుందని పలువురు అనడం బాధాకరమని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి టీఎన్జీవోఎస్ పనిచేస్తారని గుర్తు చేశారు. జీవోలను ఇంప్లిమెంట్ చేసే బాధ్యత ఉద్యోగులకు ఉందన్నారు. కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం ఉద్యోగులకు ఐదు తారీకు లోపు జీతాలను ఖాతాలో జమ చేయడం శుభ పరిణామం అని తెలిపారు. సిపిఎస్ రద్దు,టి ఏ,డి ఎలు వచ్చేలా చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సూచించారు. ఈ ప్రభుత్వంలో టీఎన్జీవోల సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు అజ్మత్ పాషా, నర్సింలు, రమేష్,శివకుమార్, రామకృష్ణ, శ్రీదేవి ,అరుణ తదితర ఉద్యోగులు ఉన్నారు.

# ముద్దాయిపేటలో ఘనంగా సర్పంచ్, పాలకవర్గం సభ్యులకు వీడ్కోలు



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః మండల పరిధిలో శుక్రవారం ముద్దాయిపేట గ్రామ సర్పంచ్ పదవీ విరమణ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు,ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ కృష్ణయ్య గౌడ్,ఉప సర్పంచ్ చాకలి లక్ష్మి,ఎంపీటీసీ రాములు,వార్డు సభ్యులు రాజప్ప,ఆరిఫ్ హుస్సేన్,రవి గౌడ్,జయమ్మ,తో పాటు పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ.. సర్పంచ్ గా ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుండి పదవి విరమణ వరకు ప్రజాసేవే మాధవసేవగా పని చేస్తూ గ్రామ ప్రజలకు అండగా ఉన్నానని ప్రజల సహకారంతో పాలకవర్గం అండగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి దశలో ఉంచానని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి వార్డులో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.ఎల్ఈడి లైట్స్ రెండు సెంట్రల్ లైటింగ్ కూడా వేపించాము పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, వై కుంట ధామం, మన ఊరు మన బడి ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు మా హయాంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నా మని అన్నారు, సమావేశంలో గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్ గౌడ్ గ్రామ పెద్దలు వాసిద్ ఖాన్,వెంకటయ్య, బస్వరాజు, రాజు ఫరీద్, భీమయ్య,వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్ష పదవి నుండి ఆనంద్‌ను తొలగించాలి

**★ బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు బి. కృష్ణయ్య**



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02)ః జిల్లా అధ్యక్ష పదవి నుండి ఆనంద్‌ను తొలగించాలని బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు బి. కృష్ణయ్య డిమాండ్ చేశారు.

వికారాబాద్ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం స్థానిక గౌలికార్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సందర్భంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే అహంకారపూరితంగా వ్యవహరిస్తూ, తనకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నానన్న ఉద్దేశంతో వేదిక నుండి కిందికి పంపించినట్లు తెలిపారు. నా పట్ల అతని అనుచరులు దురుసుగా మాట్లాడటం, అవమానపరిచే విధంగా వ్యవహరించడం, ఎంతవరకు సమంజసం అన్నారు. ఆనంద్ అహంకారంతో, అసమర్థతతో చేతగానితనంతో రాజకీయ అనుభవం లేక వికారాబాద్ ప్రజలు తీరస్కరిస్తే ఓడిపోయి, తన అసమర్ధతను ఇతరులపై నెట్టి తన ఓటమికి కారణం పార్టీ నాయకులే అనడం ఏంటని విమర్శించారు. వికారాబాద్ నియోజకవర్గనీ లో టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నదని కొత్తవారికి ఎవరికి టికెట్ ఇచ్చినా 30 నుండి 40 వేల మెజార్టీతో గెలిచేవారని అన్నారు. వికారాబాద్ ప్రజలు మాజీ ఎమ్మెల్యే ఆనందును భారీ మెజారిటీతో ఓడించినప్పటికీ ఇంకా అహంకారం తగ్గలేదని తనలో ఏమాత్రం మార్పు రాలేదని అన్నారు. త్వరలోనే పార్టీ సీనియర్ నాయకులను ఉద్యమకారులమందరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ని, మాజీ మంత్రి హరీష్ రావుని కలిసి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వల్ల పార్టీకి జరుగుతున్న నష్టాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆనంద్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్న కొంతమంది నాయకులు నా పట్ల దురుసుగా ప్రవర్తించారని భవిష్యత్తులో వారిని వదలబోనని హెచ్చరించారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం ఆనంద్ ను తప్పించి పార్టీని కాపాడాలన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీలో "లీడర్‌షిప్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిచర్"

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 02):మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్- ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఇన్వెస్టిచర్ సెర్మనీని నిర్వహించింది. యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలోని క్లబ్‌లలో విద్యార్థి నాయకులను వివిధ స్థానాలకు గుర్తించి, నియమించే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విశిష్ట డీన్‌లు, వివిధ క్లబ్‌ల ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు మరియు ఔత్సాహిక విద్యార్థులు హాజరయ్యారు."ది ఇన్వెస్టిచర్ సెర్మనీ" అనేది విశ్వవిద్యాలయం యొక్క అకడమిక్ మరియు ఎక్స్‌ట్రా కరిక్యులర్ ల్యాండ్‌స్కేప్‌ను రూపొందిం చడంలో కీలక పాత్ర పోషించే విద్యార్థుల నాయకత్వ లక్షణాలను గుర్తించడాని కి మరియు జరుపుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంద న్నారు. డీన్ ఎస్‌ఓఈ డాక్టర్ వి.విజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేయడంతో కార్యక్రమం ఆవిష్కృతమైంది. డాక్టర్ జి. విష్ణు మూర్తి హృదయపూర్వక స్వాగతం పలికారు, ఉత్సాహపూరితమైన మరియు సహకార విద్యా వాతావరణాన్ని పెంపొందించడంలో నాయకత్వం యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పారు. దీని తరువాత, డీన్ డాక్టర్. విజయ్ కుమార్, క్లబ్‌లతో తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు మరియు క్లబ్ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గ్రామీణ వర్గాలతో నిశ్చితార్థంతో సహా విద్యా రంగాలకు మించి అవకాశాలను అన్వేషించే నాయకుల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈవెంట్ యొక్క హైలైట్



గంభీరమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం చుట్టూ కేంద్రీకృతమై ఉంది, ఇక్కడ ప్రతి క్లబ్ అధ్యక్షుడు డీన్ డాక్టర్ విజయ్ కుమార్ చేత నిర్వహించబడే ప్రతిజ్ఞను తీసుకున్నారు. ప్రతి ప్రెసిడెంట్ గర్వం మరియు అంకిత భావంతో నిబద్ధతపై సంతకం చేయడంతో ఈ క్షణం యొక్క ప్రాముఖ్యత స్పష్టంగా కనిపించింది. ప్రమాణ స్వీకార కార్యక్రమం తరువాత, కొత్తగా నియమితులైన క్లబ్ అధ్యక్షులను సాదరంగా స్వాగతించారు మరియు ఉత్తేజకరమైన ప్రసంగాల ద్వారా వారి ఆలోచనలను పంచుకోవడానికి ఆహ్వానించబడ్డారు. తదనంతరం, ప్రతి అధ్యక్షుడి బాధ్యతల అధికారిక పెట్టుబడికి ప్రతీకగా బ్యాడ్జ్ వేడుక జరిగింది. కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చుతూ ప్రశంసా పత్రాలను అందజేశారు.

# అంతర్జాతీయ జపాన్ డిప్లొమా సర్టిఫికేట్ అందుకున్న జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 02) : తెలంగాణ రాష్ట్రంను అంతర్జాతీయ జపాన్ డిప్లోమా సర్టిఫికేట్ జపాన్ మాస్టర్ టోమియో ఇమామురా షిహాన్ చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గోవాలోని క్యాంపల్ ఇండోర్ స్టేడియంలో జపాన్ డిప్లోమా సర్టిఫికేట్ వేడుకలలో తెలంగాణ రాష్ట్రం నుండి తనకు అంతర్జాతీయ జపాన్ డిప్లొమా 4వ డాన్ ప్రశంస పత్రం తెలంగాణ రాష్ట్ర చీఫ్ రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో జపాన్ మాస్టర్ టోమియా ఇమామురా షిహాన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని, ఇదీ అందుకోవడం చాలా అనందంగా ఉందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర చీఫ్ రాపోలు సుదర్శన్, జపాన్ మాస్టర టోమియా ఇమామురా షిహాన్‌లకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః సర్పంచుల పదవీకాలం ముగడంతో తాండూరు మండల పరిధిలోని 33 గ్రావుపంచాయుతీలకు శుక్రవారం ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు. అందులో బెల్కటూర్ గ్రామానికి ప్రత్యేక అధికారిగా ప్రసారం శ్రీనివాస్ (ఆర్ అండ్ బి అధికారి) చేనీగోల్ గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఎంఈఓ వెంకటయ్య గౌడ్, అంతారం, గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఉప తాసిల్దార్ విజయేందర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు గ్రామాలలో ఉన్న సమస్యలపై పంచాయతీ కార్యదర్శిలతో ఆరా తీశారు గ్రామంలోని మురుగు కాలువలు, అంగన్వాడి సెంటర్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి మొండి చేయి

**ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్**



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 02): విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణలో ఏర్పాటు చేయాల్సిన ట్రిబుల్ ఐటీ, ఐఐటి, ఐఐఎం ,జిల్లాకు నవోదయ పాఠశాల గురించి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో లేకపోవడం బిజెపి కక్ష పూరిత తీరుకు నిదర్శనం అని ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ అన్నారు. సూర్య ప్రతినిధితో శుక్రవారం ఆయన మాట్లాడుతూబడ్జెట్ పూర్తిగా విద్యా రంగాన్ని, రాష్ట్ర విద్యార్థి లోకాన్ని అవమాన పరిచినట్లు ఉందని, మోడీ పాలనలో సొంతిల్లు ఓ పెద్ద కలగా మిగలనుందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదల సొంతింటి కల నెరవేర్చలేదని ఇప్పుడు లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల ఇళ్లు నిర్మిస్తానని బడ్జెట్లో ప్రవేశ పెట్టారని అన్నారు.కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చేయించిందని, రాష్ట్ర విభజన సందర్భంగా పొందుపరిచిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. ఈ బడ్జెట్ లో సుందరమైన భాషతో అందమైన అబద్ధాలను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారని, పన్ను వ్యవహారంలో కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేశారని ఆరోపించారు.